ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్


తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 126

గురువారం 7 నవంబర్ 2024 / చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ / HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## 2036 ఒలింపిక్స్ భారత్‌లో..?



7



05

# అగ్రరాజ్యం అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్

- భారీమెజార్టీతో రెండోసారి గెలుపు
- కమలా హ్యారిస్‌పై ఆధిక్యం ప్రదర్శన
- నాలుగేళ్ల విరామం తరవాత మళ్లీ వైట్‌హౌజ్‌కు రాక
- ట్రంప్‌కు కలిసి వచ్చిన బైడెన్ వైఫల్యాలు

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. ఎన్నికల పోరులో ఎదురీది విజయం సాధించారు. అమెనికన్లను ఆకట్టుకుని విజేతగా నిలిచారు. అమెరికాలోని పత్రికలు జరిపిన సర్వేలన్నీ ఆయనకు వ్యతిరేకమని తేల్చినా.. ప్రజలు మాత్రం అండగా నిలిచారు.



## ట్రంప్ గెలుపుతో భారత్ బంధం మరింత బలోపేతం

అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ

.. వివరాలు 2లో

## ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారం

అక్రమాలపై కూపీ లాగుతున్న ఏసిబి




04

## రివర్స్ ఇమేజ్ సెర్చ్ ఆప్షన్

వాట్సాప్‌లో మరో సౌకర్యం



04

## ఢిల్లీలో పరిస్థితి దారుణం

రోజురోజుకూ గాలిలో తగ్గుతున్న నాణ్యత



04



# విద్యార్థులకు నాణ్యమైన విద్యే లక్ష్యం

14న ఫేజ్-2 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరు



- వచ్చే అకడమిక్ ఇయర్లోగా అందుబాటులోకి..
- సామాజిక న్యాయం కోసమే కులగణన
- దేశనిర్మాణంలో భాగస్వాములు కావాలి
- నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల్ వర్సిటీ
- గురుకుల విద్యార్థుల ముఖాముఖిలో సీఎం రేవంత్‌రెడ్డి
- డైట్‌చార్జీల పెంపుపై ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు స్కిల్స్ కూడా అవసరమని అన్నారు. అందుకే యంగ్ ఇండి యా స్కిల్ వర్సిటీ పెట్టమాని అన్నారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన భోజనం కోసం డైట్ ఛార్జీలు పెంచామని అన్నారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. అందరికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశా లు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. అందుకే డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. 21వేల మంది ఉ పాధ్యాయులకు పదోన్నతులు కల్పించినట్లు చెప్ప కొచ్చారు. 11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామ న్నారు. దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని విద్యార్థుల కు సూచించారు.

**రోమింగ్ న్యూస్, హైదరాబాద్, నవంబర్ 6 :** సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహిస్తోందని.. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని చెప్పారు. ప్రతీ నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే అకడమిక్ ఇయర్ లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు.

మిగతా 2 లో

# మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే

- ఈ ప్రభుత్వం అశాశ్వతం.. మేమే శాశ్వతం
- ఆడించినట్లు ఆడితే చర్యలు తీసుకుంటాం
- కెటిఆర్ ఘాటు హెచ్చరికలు



04

రోమింగ్ న్యూస్ : ఈ ప్రభుత్వం అశాశ్వతం..మేమే శాశ్వతం..మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే.. అధికారులు ఒళ్లు ద్దర పెట్టుకుని పని చేయాలి. సిఎం రేవంత్ పదవి ఊడడం ఖాయం. ఆయన ఆడించినట్లు ఆడితే తరవాత మూల్యం చెల్లంఇచుకోక తప్పదు.. అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఘూటు హెచ్చరికలు చేశారు. ఆడించినట్లు ఆడితే ఉన్నతాధికారుల ఉద్యోగాలు ఊడగొడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్చరించారు.

## రాజకీయ లబ్ధి కోసమే కులగణన



ఇచ్చిన హామీలను అమలు చేయలేెందుకు కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఏలేటి

.. వివరాలు 2లో



## నిర్మాణాలకు అనుమతి హైడ్రా ఇవ్వదు

- బ్యాంకర్లు ఆందోళన చెందాల్సిన పనిలేదు
- స్వయం సహాయక సంఘాలకు రుణాలు పెంచాలి
- బ్యాంకర్లతో భేటీలో డిప్యూటి సిఎం భట్టి

వివరాలు 2 లో..



02

## మాజీ సర్పంచ్‌ల సమస్యలు పట్టవా

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

రోమింగ్ న్యూస్ : రాష్ట్రంలో సర్పంచ్‌లు తమ సమస్యల పట్ల ఆందోళన చేస్తుంటే పట్టించుకోరా అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించా రు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన మ్యానిఫెస్టోను పట్టించుకోకుం డా ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందని ఆయన ట్విట్టర్ ద్వారా ప్రశ్నించారు.



## సర్వేతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది

- దుష్ప్రచారాలను నమ్మొద్దని హితవు
- జిహెచ్ఎంసీలో ప్రారంభించిన మంత్రి పొన్నం

05

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం 7 నవంబర్ 2024





# విద్యార్థులకు నాణ్యమైన విద్యే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

చదువుతో పాటు స్కిల్ ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. అందుకే విద్యార్థి, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. టాటా ఇనిస్టిట్యూట్ సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తు న్నామని.. సాంకేతిక నైపుణ్యంతో పాటు ప్రభుత్వం ఉద్యోగ భద్రతను కల్పిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి.. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని వారిని ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నాం.వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. ఇవాళ్టి విద్యార్థులు రేపటి పౌరులుగా మారి తెలంగాణ అభివృద్ధిలో



భాగస్వాములు కావాలి. సచివాలయం రాష్ట్రానికి గుండెకాయ లాంటిది. ఉన్నత చదువులు చదివి భవిష్యత్ లో మీరు సచివాలయంలో అడుగు పెట్టాలని? పరిపాలనలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నా. గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా 100కు డయల్ చేసి సమాచారం అందించండి. వ్యసనాలకు బానిసైతే జీవితాలు నాశనం అవుతాయి. ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతను అలవరచుకోవాలి. 14 నవంబర్ న 15వేల మంది విద్యార్థులతో ఒక మంచి కార్యక్రమం తీసుకుంటున్నాం. అదే రోజు ఫేజ్-2 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేయ బోతున్నామని సీఎం తెలిపారు. ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.



## నిర్మాణాలకు అనుమతి హైడ్రా ఇవ్వదు




**హైదరాబాద్,నవంబర్ 6 :** బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. హైడ్రా భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం ప్రజా భవన్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీహెచ్ఎంసీ, టౌన్ప్లానింగ్ వంటి ప్రభుత్వ విభాగాలు అన్ని అంశాలు పరిశీలించి నిర్మాణాలకు అనుమతులు ఇస్తాయని, ఏ ప్రభుత్వమైనా వీటిని కొనసాగిస్తాయని వివరించారు. హైడ్రా సెక్యూరిటీ, ట్రాఫిక్ నియంత్రణ, అక్రమార్కులు పార్కులు, సరస్సులు ఆక్రమించుకోకుండా చూస్తుందని తెలిపారు. ప్రభుత్వంలోని కొన్ని శాఖలకు బ్యాంకింగ్ రంగం ద్వారా చేయూతను అందించాలని ఉద్దేశంతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కుటుంబాలకు ఆర్థికంగా చేయూతను ఇవ్వాలనేదే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వెనుక ఉన్న ఉద్దేశమన్నారు. స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు భట్టి విక్రమార్క.. కార్పొరేట్ కమర్షియల్ బ్యాంకులు తొమ్మిది నుంచి.. 13 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి. బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో పనిచేయాలి. రుణాలు ఇచ్చే ముందు ఉన్న నిబంధనలు సరళ తరం చేయాలి. ప్రైవేటు విభాగాల్లో బ్యాంకర్లు ఇచ్చిన రుణాల రికవరీ శాతం తక్కువగా ఉంటుంది. అదే స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇచ్చిన రుణాల రికవరీ శాతం చూస్తే 98 శాతానికి పైగా ఉంది. హైదరాబాదులో 3000 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్ణయించాం. వాటిని ఐదు వేల కోట్లకు తీసుకువెళ్లాలి. అని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ట్రంప్ గెలుపుతో భారత్ బంధం మరింత బలోపేతం

### అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ




**న్యూఢిల్లీ,నవంబర్ 6 :** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ట్రంప్ చరిత్రాత్మక విజయం సాధించారని ఎక్స్ లో ట్వీట్ చేశారు. తమ మైత్రి వల్ల భారత్-అమెరికా బంధం బలోపేతం అవుతుందని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు దేశాల ప్రజల జీవితాలు మెరుగుపరుద్దమని, ప్రపంచ శాంతి, సుస్థితర, శ్రేయస్సు కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయ దుందుభి మోగిస్తున్నారు. ట్రంప్ మ్యాజిక్ ఫిగర్ 270 దాటేశాడు.. స్వింగ్ స్టేట్స్‌లో ట్రంప్ సత్తా చాటారు. ఈ ఫలితాలపై ట్రంప్ కూడా స్పందించాడు. తన జీవితంలో ఇలాంటి క్షణం ఎప్పుడూ చూడలేదని, అమెరికా ప్రజల కష్టాలు తీరబోతున్నాయని చెప్పారు. అమెరికా ప్రజలు ఇలాంటి విజయాన్ని ఎప్పుడూ చూడలేదన్నారు. అమెరికాకు పూర్వవైభవం తెస్తానని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేస్తానని, తన గెలుపుతో అమెరికాకు మేలు జరుగుతుందన్నారు. స్వింగ్ రాష్ట్రాల్లో తాను ఊహించిన దానికంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని చెపుకొచ్చారు. తనకు 315కు పైగా ఎలక్టోరల్ ఓట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. తన విజయానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సెనెట్‌తో పాటు కాంగ్రెస్‌లో కూడా తమకే ఆధిక్యమని ఉందన్నారు. కొత్త చట్టాలను తీసుకురావడానికి తమకు ఇబ్బందులు లేవని, అమెరికాకు స్వర్ణయుగాన్ని తీసుకొస్తామని చెప్పారు. అసాధ్యాన్ని అమెరికా ప్రజలు సుసాధ్యం చేశారన్నారు. ఎవరైనా చట్టబద్ధంగానే దేశంలోకి రావాలని, సరిహద్దులను నిర్ణయిస్తామన్నారు. మస్క్ సహా తన విజయం కోసం పనిచేసిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. తన విజయంలో ఎలాన్ మస్క్‌దే కీలకపాత్ర ఉందని, అమెరికా రాజకీయాల్లో కొత్త స్టార్ ఎలాన్ మస్క్ అని కొనియాడారు. ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ తనకు సరైన ఛాయిస్ అని చెప్పుకొచ్చారు.

## రోడ్ల మరమ్మత్తులో ఇంత నిర్లక్ష్యమా : కోమటిరెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 6 :** వర్షాలకు రోడ్లు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రిపేర్లు చేయకుండా నిర్లక్ష్యం చేయడం ఎందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్అండ్ బీ ఆఫీసర్లపై అగ్రహం వ్యక్తం చేశారు. ఆర్అండ్ బీ అధికారులతో రివ్యూ మీటింగ్‌లో అధికారుల తీరుపై మండిపడ్డారు. నిద్రమత్తు వీడి..దెబ్బతిన్న రోడ్లను వెంటనే రిపేర్లు చేయాలని ఆదేశించారు. మాటలు వద్దని రిజల్ట్ మాత్రమే కావాలని అధికారులపై ఫైర్ అయ్యారు. మీరేమో ప్రతి రివ్యూలో రోడ్లు బాగున్నాయని చెబుతారు..ప్రజలు రోడ్లు బాగాలేవంటున్నారని..ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించి..నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ప్యాచ్‌వర్క్‌చేయడానికి ఇంత లేట్ ఎందుకు అవుతుందని ప్రశ్నించారు. పార్ట్‌హోల్స్ నింపకుండా ఏం చేస్తున్నారని మండిపడ్డారు. అధికారుల పనితీరుపై ఇకపై ప్రతివారం రివ్యూ చేయాలని చీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్, స్పెషల్‌సెక్రటరీ దాసరి హరిచందనను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు.

## గవర్నర్‌తో సీఎం రేవంత్ భేటీ

### కులగణనపై వివరించిన సీఎం



**హైదరాబాద్,నవంబర్6 :** తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం రాజ్‌భవన్‌లో సమావేశమయ్యారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనకు సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా గవర్నర్ వర్మకు ఆయన తెలిపారు. దేశానికి రోల్ మోడల్‌గా నిలిచేలా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్నట్లు గవర్నర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ భేటీలో సీఎం రేవంత్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీతోపాటు ఎంపీలు బలరాం నాయక్, కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్‌భవన్ సెక్రటరీ బుర్రా వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. 2025లో చేపట్టే దేశవ్యాప్త జనగణలో తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వేను పరిగణలోకి తీసుకునే అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని గవర్నర్‌ను సీఎం కోరారు. ఈ సందర్భంగా తన సోదరుడి కూతురు వివాహానికి గవర్నర్‌ను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.

## కుల వివక్ష నిర్మూలనకే కులగణన: కొండా సురేఖ



**హైదరాబాద్, నవంబర్ 6 :** రాష్ట్రంలో కుల వివక్షను పోగొట్టడానికే కుల గణన సర్వే చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ తెలిపారు. సర్వే ద్వారా నష్టపోయిన కులాలలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఆయా వర్గాలను ఆదుకునేందుకు పనికి వస్తుందని అన్నారు. కొంతకాలంగా కొన్ని కులాలు తీవ్ర వివక్షకు గురవుతున్నాయని చెప్పారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన 'మంత్రులతో ప్రజల ముఖాముఖి' కార్యక్రమంలో మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఫోన్‌లో ఆదేశించారు. ఈ సర్వేతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కులంతో భాజపాకు ఏం పని అని ప్రశ్నించారు. రాహుల్ కులం తెలియాలంటే దేశంలో కులగణన చేయండి.. కుల పత్రంతో ఆయన ఇంటికి వెళ్తే చెబుతారని ఎద్దేవా చేశారు. భాజపా కొన్ని వర్గాలకే న్యాయం చేస్తుందని మంత్రి మండిపడ్డారు.

## మాజీసర్పంచ్‌ల సమస్యలుపట్టవా

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్




**హైదరాబాద్,నవంబర్ 6 :** రాష్ట్రంలో సర్పంచ్‌లు తమ సమస్యల పట్ల ఆందోళన చేస్తుంటే పట్టించుకోరా అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన మ్యానిఫెస్టోను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందని ఆయన ట్విట్టర్ ద్వారా ప్రశ్నించారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లు గత కొద్ది రోజులుగా ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. దీనిపై బండి సంజయ్ స్పందిస్తూ కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో 73వ, 74వ రాజ్యాంగ సవరణల ప్రకారం, స్థానిక సంస్థల మూడంచెల వ్యవస్థకు బాధ్యతలు, నిధులు, స్థానిక అభివృద్ధి పనుల నిర్వహణను అప్పగించడం ద్వారా పంచాయతీల గత వైభవంతో పునరుజ్జీవింపబడుతుందని చెప్పినట్లు బండి గుర్తు చేశారు. అందుకు విరుద్ధంగా ఇప్పుడు ఆ హామీలను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.

## మామునూరు ఎయిర్‌పోర్టుకు ఇక మహర్దశ

### పూర్తిస్థాయి ఎయిర్‌పోర్టుగా నిర్మాణం.. .అధికారులతో మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 6 :** మామునూరుకు ఇక మహర్దశ పట్టనుంది. దీనిని పూర్తిస్థాయి ఎయిర్‌పోర్టుగా తీర్చి దిద్దాలని ప్రభుత్వం సంకల్పించింది. దీంతో ఈ ప్రాంత ప్రజల అవసరాలతో పాటు, పర్యాటకంగా మంచి ఫలితం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. వరంగల్‌లోని మామునూర్ ఎయిర్ పోర్ట్ కోసం భూసేకరణను త్వరితగతిన పూర్తిచేసి.. మూడేళ్లలో విమానాశ్రయాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. తాత్కాలిక ఏర్పాట్ల కన్నా భవిష్యత్ అవసరాలను దృష్టిలోపెట్టుకొని ఎయిర్ పోర్ట్ నిర్మాణపనులు పూర్తిచేయాలని సూచించారు. సచివాలయంలోని మంత్రి ఛాంబర్‌లో మామునూర్ ఎయిర్ పోర్ట్‌పై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతీ 15 రోజులకోసారి పనుల పురోగతిపై తాను సమీక్ష చేస్తానని మంత్రి తెలిపారు. విమానాశ్రయాన్ని నిర్మించి వదిలేయకుండా విమానాల రాకపోకలపై దృష్టిపెట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీ ఉన్నతాధికారులకు సూచించారు. వరంగల్ ఎయిర్ పోర్ట్‌ను ఉడాన్ పథకంతో అనుసంధానం చేసి ఇతర పెద్ద పట్టణాలతో రాకపోకలకు అనువుగా మార్చాలన్నారు. యునెస్కో సైట్ రామప్ప, భద్రకాళీ, వెయ్యిస్తంభాల దేవాలయం ఇతర కాకతీయ కట్టడాలతోపాటు టెక్స్ టైల్ పార్క్ అవసరాలు, భవిష్యత్ పరిశ్రమలకు అనుగుణంగా ఎయిర్ పోర్ట్‌ను తీర్చిదిద్దాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. స్థానిక నాయకులు, అధికారులతో కలిసి స్వయంగా మామునూర్‌కు వచ్చి ఎయిర్ పోర్ట్ స్థితిగతులను పరిశీలిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధికి కోటిన్నర విరాళం



**హైదరాబాద్, నవంబర్ 6 :** తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు లిమిటెడ్ పాలకవర్గం ముఖ్యమంత్రి సహాయనిధికి కోటిన్నర(రూ. 1,51,01,116 ) విరాళం అందించింది. బుధవారం జూబ్లీహిల్స్ లోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావును టీజీ కాబ్ పాలవర్గం సభ్యులు కలిశారు. ఈ మేరకు విరాళం చెక్కును అందజేశారు. సీఎంను కలిసిన వారిలో ఎం రవీందర్ రావు, వైస్ చైర్మన్ కే. సత్తయ్య, పలువులు డైరెక్టర్లు ఉన్నారు. ఇదిలావుంటే బిఆర్ఎస్ నేత కాసాని జ్ఞానేశ్వర్ కుటుంబసమేతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తన కుమారుడి వివాహానికి ఆహ్వానించారు.

## అప్పుల బాధకు కుటుంబం బలి



**బాసర, నవంబర్ 6 :** అప్పుల వారి వేధింపులకు ఓ కుటుంబం బలైంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే..నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాల్కల్ రోడ్‌లో ఉప్పలించి వేణు, అతని భార్య అనురాధ, కూతురు పూర్ణిమ నివాసం ఉంటున్నారు. వీరు నిజామాబాద్ జిల్లా కేంద్రంగా చిరు వ్యాపారం చేసుకుంటున్నారు. గంజ్ మార్కెట్‌లో ఇద్దరు వ్యాపారులైన రోషన్, వికాస్ దగ్గర వేణు సుమారు 3 లక్షల రూపాయల అప్పు తీసుకున్నాడు. తీసుకున్న అప్పు సకాలంలో తీర్చలేదని, అందుకు చక్రవడ్డీ వేసి కట్టాలని, లేకుంటే వయసున్న వారి కూతురు సంగతి తేలుస్తామని ఇంటికి మనషులను పంపి బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ బెదిరింపులు తట్టుకోలేక తనువు చాలించాలని మూకుమ్మడిగా నిర్ణయం తీసుకున్నారు. బుధవారం బాసరకు కుటుంబ సమేతంగా చేరుకుని మొదటి ఘాట్ వద్ద గోదావరిలో పడి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ సంఘటన గమనించిన స్థానికులు కొందరు తల్లిని కాపాడారు. తండ్రి మృతదేహం లభ్యం కాగా, కుమార్తె గల్లంతైంది. ఆమె మృతదేహం కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. కాగా, అప్పులవారి బెదిరింపులు, వేధింపులు భరించలేక గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆత్మహత్యకు తెగబడ్డామని తల్లి అనురాధ తెలిపింది. సంఘటన స్థలం వద్ద చేరుకున్న ఎస్సై మహేష్, సీఐ మల్లేష్ వివరాలు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్టు తెలిపారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం 7 నవంబర్ 2024





## శ్రీ స్వామి అమ్మవార్లకు వెండి సామాన్లు విరాళం





శ్రీశైలం, నవంబర్ 6 ( రోమింగ్ న్యూస్ ) : శ్రీ కె. రామిరెడ్డి, రాజమహేంద్రవరం వారు దేవస్థానానికి పలు వెండిస్తువులను విరాళంగా అందజేశారు. వీరు నిన్నటి రోజున (05.11.2024) వీటిని అందజేయడం జరిగినది. వీరు మొత్తం 790 గ్రాముల బరువుగల మూడు వెండి కిరీటాలు, 435 గ్రాముల బరువుగల ఒక వెండి పళ్ళెం, 485 గ్రాముల బరువుగల ఒకటి శఠారిని సమర్పించారు. అమ్మవారి ఆలయప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో దాతలు వీటిని అధ్యాపక ఎం.పూర్ణానందం, పర్యవేక్షకులు కె అయ్యన్నకు, గుమాస్తా సావిత్రికి అందజేశారు. అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేయడం జరిగింది.

## ధాన్యం కొనుగోలు సక్రమంగా జరగాలి

### రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదు

### జనగామ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్





జనగామ, నవంబర్ 6 (రోమింగ్ న్యూస్) : జనగామ జిల్లాలో ధాన్యం కొనుగోలు సందర్భంగా రైతులు అనేక అవస్థలు పడుతున్నారని వర్షాల వల్ల ధాన్యం నీట మునుగుతుందని రైతులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని వివిధ వర్గాలు ఆరోపిస్తూ పలు సందర్భాలలో ఆందోళనలు కూడా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా తో పాటు జాయింట్ కలెక్టర్లు కూడా కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ ఆకస్మిక తనిఖీలు చేస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ధాన్యం కొనుగోలు ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. జనగామ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలని బుధవారం పరిశీలించిన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మీడియాతో మాట్లాడారు.

జనగామ జిల్లా చిల్పూర్, తరీగొప్పుల, నర్మెట్ట, బచ్చన్నపేట తదితర మండలాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ సందర్శించి అనేక విషయాలను చెకింగ్ చేస్తూ ఆయన పలు సూచనలు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతుల దగ్గర నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యం త్వరితగతిన ట్యాగ్ చేసిన మిల్లులకి తరలించాలన్నారు కొనుగోలు వివరాలని ఓ పి ఎం ఎస్ (%ట్రామీ%) సైట్ లో ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేసి ఆయా రైతుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. ప్రతీ కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పాలిన్, తేమ శాతం కొలిచే పరికరాలు, రైతులకు మౌలిక సదుపాయాలు ఉండాలని నిర్వాహకులని ఆదేశించారు అనంతరం తరీగొప్పుల మండలం లోని అబ్దుల్ నాగారం లో జరుగుతున్న సమగ్ర సర్వే తీరును పరిశీలించి అధికారులకు తగు సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఆయా మండలాల తహసీల్దార్ లు,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## కుల వివక్ష నిర్మూలనకే కుల గణన: కొండా సురేఖ

హైదరాబాద్,నవంబర్ 6 : రాష్ట్రంలో కుల వివక్షను పోగొట్టడానికే కుల గణన సర్వే చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ తెలిపారు. సర్వే ద్వారా నష్టపోయిన కులాలలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఆయా వర్గాలను ఆదుకునేందుకు పనికి వస్తుందని అన్నారు. కొంతకాలంగా కొన్ని కులాలు తీవ్ర వివక్షకు గురవుతున్నాయని చెప్పారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన 'మంత్రులతో ప్రజల ముఖాముఖి' కార్యక్రమంలో మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఫోన్‌లో ఆదేశించారు. ఈ సర్వేతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కులంతో భాజపాకు ఏం పని అని ప్రశ్నించారు. రాహుల్ కులం తెలియాలంటే దేశంలో కులగణన చేయండి.. కుల పత్రంతో ఆయన ఇంటికి వెళ్తే చెబుతారని ఎద్దేవా చేశారు. భాజపా కొన్ని వర్గాలకే న్యాయం చేస్తుందని మంత్రి మండిపడ్డారు.

# గెలుపు కోసం ఉచిత విన్యాసాలు!

ఎన్నికల్లో గెలవడమే లక్ష్యం. కాంగ్రెస్ కావచ్చు..బిజెపి కావచ్చు..తాయిలాలు ప్రకటించి ప్రజలను బురిడీ కొట్టిస్తున్నాయి. ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నాయి. అధికారంలోకి రాగానే తమ స్వలాభమే తప్ప ప్రజల మేలుకోరి పనిచేయడం లేదు. కేంద్రంలో పదేళ్లు దాటినా బిజెపిలో మార్పురావడం లేదు. 2 కోట్ల ఉద్యోగాల హామీ గాలిలో, ఢిల్లీ కాలుష్యంలో కొట్టుకు పోయింది. కేవలం పన్నులు బాదడం తప్ప దానికి మరోటి తెలియడంలేదు. జార్ఖండ్,మహారాష్ట్రల్లో మాత్రం కాంగ్రెస్, బిజెపిలు అధికారం కోసం నానాగడ్డీ కరుస్తున్నాయి. జార్ఖండ్ ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో ఇండియా కూటమి తన మేనిఫెస్టో విడుదల చేసింది. కూటమి పార్టీలైన జార్ఖండ్ ముక్తిమోర్చా (జెఎంఎం), కాంగ్రెస్, ఆర్జేడీ, సీపీఎం ఉమ్మడిగా ఏడుగ్యారంటీలతో ఈ మేనిఫెస్టోను ప్రకటించాయి. పదిలక్షలమంది యువతకు ఉపాధి, పదిహేను లక్షల రూపాయలవరకూ ఆరోగ్యబీమా, నాలుగువందల యాభైరూపాయలకే సిలండర్, మహిళలకు నెలకు రెండున్నరవేల రూపాయలు, ప్రతివ్యక్తికీ ఏడుకేజీల ఆహారధాన్యాలు, వరి కనీసమద్దతుధరను ఎనిమిది వందల రూపాయలు పెంచడం, వెనుకబడిన తరగతులవారికి ప్రత్యేక కమిషన్, మైనారిటీల హక్కుల పరిరక్షణ ఇందులో ఉన్నాయి. ఈ హామీలన్నీ ఇప్పుడు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కొనసాగించివుంటే నమ్మకం ఉండేది. కానీ బిజెపి,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలకే దిక్కులేదు. ఆదివాసుల ఓట్లకోసం బీజేపీ ఎంతగా కష్టపడుతోంది. ఇటీవలి ఎన్నికల సభలో మోదీ చేసిన వ్యాఖ్యలు చూస్తే ఇది తెలియచెబుతాయి. ప్రధానంగా బంగ్లాదేశీ అక్రమ వలసదారులు జార్ఖండ్ మూలమూలల్లోకి చొరబడ్డారని, వారికి దొంగసర్టిఫికేట్లు ఇచ్చి స్థిరపరచడం ద్వారా ఇండియా కూటమిలోని పార్టీలు అతిపెద్ద ఓటుబ్యాంకును తయారుచేసుకున్నాయని ఆరోపిస్తూ సెంటిమెంట్ ప్రయోగిస్తున్నారు. ఆ చొరబాటుదారులు గిరిజన ఆడబిడ్డలమీద అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని, విద్యాసంస్థలకు మైనారిటీ గుర్తింపుతో ఆదివాసీ విద్యార్థులకు జెఎంఎం ప్రభుత్వం అన్యాయం చేస్తున్నదని బీజేపీ విమర్శలు చేస్తోంది. సంథాల్ పరగణాస్‌లో పెద్దసంఖ్యలో అక్రమ చొరబాటుదారులు స్థిరపడ్డారంటూ జార్ఖండ్ హైకోర్టులో ఒక పిల్ దాఖలు కావడం, దానిపై మీడియాలో విస్తృతంగా చర్చ జరుతూండటం ఎన్నికల్లో బిజెపి వాడుకుంటోంది.గత ఎన్నికల్లో బీజేపీ కంటే ఓ ఐదుసీట్లు ఎక్కువ తెచ్చుకున్న జెఎంఎం, కాంగ్రెస్‌తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ప్రతీ చిన్న ఎన్నికనూ తీవ్రంగా తీసుకొనే బీజేపీ ఈ మారు జార్ఖండ్‌ను స్వాధీనం చేసుకోవడానికి శాయశక్తులా ప్రయత్నిస్తోంది. బీజేపీ ఇప్పటికే విడుదల చేసిన మేనిఫెస్టోలో, తాను అధికారంలోకి రాగానే 2.87లక్షల ప్రభుత్వోద్యోగాలను భర్తీచేస్తానని, నెలకు రెండువేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇవ్వడంతోపాటు, మహిళలకు వివిధ పథకాలద్వారా దండిగానే ఆర్థిక సాయం ప్రకటించింది. పదేళ్ళక్రితం బీజేపీ ఆదివాసీయేతరులను, ప్రధానంగా ఓబీసీలను దగ్గరకు చేర్చుకొని జార్ఖండ్‌లో అధికారంలోకి రాగలిగింది. ఆ ఎన్నికల్లో మోదీ హవా ఉధృతంగా ఉన్నందువల్ల కూడా ఆ ఎత్తుగడ సులువుగా పనిచేసింది. కాని ఇప్పుడా పరిస్థితి లేదు. ఎందుకంటే బిజెపి పాలన ఎలావుందో గత పదేళ్లుగా ప్రజలు అనుభవిస్తున్నారు. అధికారంలోకి రావడం కోసం కర్ణాటక, తెలంగాణలో ఇష్టారీతిన ఇచ్చిన గ్యారెంటీలు, హామీలు, ప్రకటించిన పథకాలు అమలు చేయలేక, చేయలేమని ప్రజలకు చెప్పలేకపోతున్న తీరును ప్రజలు చూస్తున్నారు. మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికలకు ముందు ఈ రకమైన హామీలు గుప్పించినా ప్రజలు ఇరుపార్టీలను నమ్మేంతగా పరిస్థితులు లేవు. ఎన్నికల సమయంలో అలవికాని హామీలిచ్చి ఏదోరకంగా ఆయా రాష్ట్రాల్లో అధికారం దక్కించుకునేందుకు బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఎత్తుగడలు వేస్తున్నాయి. చాంతాడంత లిస్టుతో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తరవాత హామీలు అమలు చేయలేక చతికిలపడడం అలవాటు చేసుకున్నారు. ఐదేళ్ల తరవాత మళ్లీ కొత్తగా హామీలు ఇవ్వడానికి వెనకాడడంలేదు. ఇప్పటికే అనేక సందర్భాల్లో ఇచ్చిన హామీలు అమలుచేయలేని అసహాయతను బయటపెడుతున్నారు. దున్నపోతు మీద వాన పడినట్టు పట్టించుకోనట్టు నటించడం కూడా అలవాటు చేసుకున్నారు. మ్యానిఫెస్టోలో హామీలు గుప్పించడం మాత్రంమానడంలేదు. బీజేపీ పరిస్థితి కూడా కాంగ్రెస్‌కు భిన్నంగా ఏమీ లేదు. ఉచితాల గురించి అభ్యంతరాలు వ్యక్తం చేసే మోదీ బృందం కూడా వాటి బాటే పట్టింది. ప్రతీ మహిళకు రూ.2,100 ఇస్తామని ఝార్ఖండ్‌లో చెప్పిన బీజేపీ, నిరుద్యోగ భృతి కూడా ఇస్తామని చెప్పింది. మహారాష్ట్రలోనూ ఇదే అంశంపై బీజేపీ ఆధారపడ్డట్టు కన్పించింది. ముఖ్యమంత్రి లడ్కీ బచావ్ పేరుతో మహిళలకు ప్రతీ నెల రూ.1500 హామీ ఇచ్చి, ఇప్పటికే పాక్షికంగా అమలుచేస్తున్నారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీ హామీ మామూలే. ఉచితాలు, హామీల విషయంలో ఈ రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ కూటములు కూడా తక్కువేం తినలేదు. ఒకడుగు ముందుకేసి మహారాష్ట్రలో ప్రతి మహిళకు నెలకు రూ.2 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ, కర్ణాటక అనుభవాలతో కాంగ్రెస్ హామీల కన్నా, అధికారమే మిన్న అన్న ధోరణిలో సాగుతోంది. గత హామీల అమలుకు దిక్కు లేకున్నా, కొత్త హామీలు, పథకాలు ప్రకటిస్తే ప్రజలు ఓట్లేస్తారులే అన్న ధీమాలో కాంగ్రెస్, బీజేపీలు ఉన్నట్లుగా కనపడుతున్నది. బీజేపీ, కాంగ్రెస్‌లకు ఏ విషయంలో విభేదాలున్నా ప్రజలకిచ్చే హామీల విషయంలో ఈ రెండు పార్టీల వ్యవహారశైలి ఒక్కటే అన్నట్టుగా ఉన్నది. ప్రజల నిజమైన అవసరాలపై వాటికి పట్టింపులేదు. ఇచ్చిన హామీలు తప్పనిసరిగా నెరవేర్చాలనే బాధ్యత లేదు. అధికారమే పరమావధి అన్నట్టుగా వీరి కార్యాచరణ ఉంది. అందుకే ప్రజలు ఎప్పటికప్పుడు చైతన్యం కావాలి. మిగతా రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా లేదా తెలుసుకోవాలి. అలాగే ఉచిత హామీలను తిరస్కరించాలి. అప్పుడే నాయకులు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేస్తారని గుర్తించాలి.

# అయ్యప్ప మాలధారులకు పండగ

### కఠిన నియమాలతో పూజలు



తిరుపతి, నవంబర్ : కార్తీకమాసంలో అయ్యప్ప భక్తులకు నిజమైన పండగ. ఎక్కడచూసిన మాలధారులు కనిపిస్తుంటారు. శబరిమల అయ్యప్పస్వామిని లక్షలాది మంది తమ ఇష్టమైన దైవంగా కొలుస్తారు. ఎంతో మంది దేవుళ్లు ఉన్నా..అయ్యప్పస్వామికి ఓ ప్రత్యేకత ఉంది. అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేయడం, 41 రోజుల పాటు దీక్ష చేపడ్డటం, ఉత్సవాలు నిర్వహించడం అన్నీ ప్రత్యేకమే. శబరిమల ఆలయం కేరళ రాష్ట్రంలోని పట్టనంతిట్ట జిల్లాలో పశ్చిమ కనుమల్లో సహ్యాద్రి పర్వత శ్రేణుల

మధ్య ఉంది. సముద్రమట్టానికి సుమారు 3వేల అడుగుల ఎత్తులో దట్టమైన అడవులు, 18 కొండల మధ్య కేంద్రీకృతమై ఉంది. శబరిమలకు చేరేందుకు పంబానది నుంచి కాలినడక మార్గం తప్ప ఎలాంటి రవాణా సౌకర్యం లేదు. తిరుమల కొండలు ఎంత ప్రత్యేకమైనవో, ఇక్కడ అయ్యప్ప కొండలు కూడా అంతే ప్రత్యేకమైనవి. శబరిమలలో ఉండే 18 మెట్లు 1984 వరకు రాతి మెట్లపైనే భక్తులు వెళ్లి అయ్యప్పస్వామిని దర్శించుకునేవారు. అప్పట్లో భక్తులు అయ్యప్ప దీక్ష ఎన్నిసార్లు తీసుకుంటే అన్నిమెట్లకు కొబ్బరికాయలు కొంటే ఆచారం ఉండేది. ఈ ఆచారం వల్ల మెట్లపై ఉండే రాళ్లు చెడి పోవడంతో 1985 సంవత్సరం నుంచి పంచలోహంతో కప్పి మెట్లను తయారు చేయించారు. బంగారం, వెండి, రాగి, ఇనుము, తగరం వంటి వాటిని ఈ 18 మెట్లకు అమర్చారు. ఎంతో పరమ పవిత్రంగా భావించే ఈ మెట్లపై ఇతరులెవ్వరిని అనుమతించరు. ఈ మెట్లు ఎక్కాలంటే 41 రోజుల పాటు దీక్ష చేపట్టి, నియమ నిష్టలు, కఠిన నిబంధనలు పాటించి ఎక్కాల్సిందే.అయితే ఈ 18 మెట్లకు ప్రత్యేకత ఉంది. మొదట ఐదు మెట్లు పంచేంద్రియాలకు సంకేతం. ఆ తర్వాత 8 మెట్లు అష్టరాగాలకు సంకేతం. అనంతరం



3 మెట్లు సత్వం, తామసం, రాజషానికి సంకేతం. ఈ త్రిగుణాలు బద్ధకాన్ని విడిచిపెట్టాలని సూచిస్తాయి. చివరి రెండు మెట్లు విద్య, అవిద్యకు సంకేతం. విద్య అంటే జ్ఞానం పొందడానికి, అవిద్య అంటే అహంకారాన్ని వదిలిపెట్టడానికి సంకేతం. శబరిమలను దర్శించుకుంటే దోషాలు, కష్టాలు తొలగుతాయని భక్తుల నమ్మకం. దీక్షను చేపట్టిన భక్తులు ఈ మెట్లను ఎక్కిన తర్వాత మొదటగా కనిపించేది ధ్వజస్తంభం. 200 ఏళ్ల క్రితం అయ్యప్పస్వామి గర్భాలయంపైన, ఆలయం చుట్టూ బంగారు రేకులతో కప్పించారు. ఆ బంగారు రేకులపై అయ్యప్పస్వామి జన్మ రహస్యాన్ని చెక్కారు. పిల్లలు లేని పందలరాజుకు బాలుని రూపంలో అడుగులు అగుపించడం, అయ్యప్పస్వామి తన కుమారునిగా పెంచుకోవడం, అయ్యప్పస్వామి తన తల్లి ఆరోగ్యాన్ని బాగు చేయించుకోవడం కోసం, పులి పాల కోసం వేటకు వెళ్లడం, యోగముద్రలో చివరి సారి ఇక్కడ అయ్యప్ప కొలువుదీరడం లాంటి చరిత్రనంత బంగారు రేకులపై లిఖించారు.

# ఆందోళనకరంగా అత్యాచారాలు, అఘాయిత్యాలు

### కఠిన శిక్షలతోనే దుండుగులకు చెక్

### ప్రజలు అప్రమత్తం కావడమే పరిష్కారం

అమరావతి, నవంబర్ 6 : రాష్ట్రంలో మహిళలు, బాలికలపై హత్యాచారాలు, దాడులు, లైంగిక వేధింపులు ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఒకటి తరవాత మరొకటి అన్నట్లుగా అఘాయిత్యాలు చోటు చేసుకుంటున్నాయి. మృగాళ్లు భయం లేకుండా విచ్చలవిడిగా తెగబడుతున్నారు. బహిరంగంగా ఉరితీసే వరకు ఇవి ఆగవన్న రీతిలో సాగుతున్నాయి. మహిళలపై నేరాలు ఇంతగా పెచ్చుమీరడానికి ఉన్మాదులు యథేచ్ఛగా చెలరేగి పోవడానికి ప్రధాన కారణం నేరం చేయకూడదన్న భయం లేకపోవడమే. సత్వర దర్యాప్తు, నిందితులకు చట్ట ప్రకారం శిక్షలు పడితేనే నేరాలు అదుపులోకి వస్తాయి. ఒక్కో ఘటన చూస్తుంటే మనం నాగరిక సమాజంలోనే ఉన్నామా అన్న భయం కలుగుతోంది. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నా దారికి రావడంలేదు. ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి కఠనంగా శిక్షలు పడేలా చేస్తామని హోంమంత్రి అనిత హెచ్చరిస్తున్నారు. అలాగే డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. వారం రోజుల్లోనే రాష్ట్రంలో ఇద్దరిపై గ్యాంగ్ రేప్, మరో ఇద్దరిపై ఘోర దాడులు కలచివేస్తున్నాయి. శ్రీసత్యసాయి జిల్లాలో అత్తా కోడళ్లపై దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. కడప జిల్లా బద్వేలులో ఇంటర్ విద్యార్థినిపై ఆమె స్నేహితుడే పెట్రోలు పోసి తగలబెట్టగా, 90 శాతం గాయాలతో ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి చివరికి ప్రాణాలు విడవడం అత్యంత బాధాకరం. తెనాలిలో నర్సు దాడికి గురై బ్రెయిన్ డెడ్ స్టేజిలో గుంటూరు జనరల్ ఆస్పత్రిలో కొట్టుమిట్టాడుతోంది. ఇటీవలే నంద్యాల జిల్లాలో ఎనిమిదేళ్ల బాలిక అత్యాచారానికి, హత్యకు గురైంది. జూన్‌లో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వారానికే బాపట్ల జిల్లా చీరాల వద్ద పంట పొలాల్లో మహిళ మృతదేహాన్ని గుర్తించగా ఆమె సామూహిక అత్యాచారం, హత్యకు గురైందని గుర్తించారు. ఇవి తెలిసొచ్చిన అఘాయిత్యాల్లో కొన్ని మాత్రమే. బయటికి రానివి ఇంకా ఎన్ని ఉన్నాయో తెలీదు. జూన్‌లో బాపట్ల జిల్లాలో మహిళ హత్యాచారానికి గురైతే ఇప్పటికీ కేసు అతీగతీ లేదు. అలాంటిదే ఇంకో ఘటన జరిగాక తీరిగ్గా ఇప్పుడు ప్రత్యేక కోర్టులని, హైకోర్టుకు లేఖ రాస్తామంటున్నారు ముఖ్యమంత్రి, హోం మంత్రి. ఆడపిల్లపై చేయి వేసిన వాడికి అదే చివరి రోజవతుందని సి.ఎం, హోం మంత్రి నాలుగు మాసాల్లో ఎన్నో సార్లు హూంకరించినా ఘోరాలు ఆగింది లేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళలపై, చిన్న పిల్లలపై నేరాలు 74 జరిగాయన్నది ఒక లెక్క. ఆరుగురు హత్యకు గురికాగా, మరో ఐదుగురు బలవన్మరణాలకు పాల్పడ్డారు. అలాగని ఈ ప్రభుత్వం వచ్చాకనే మృగాళ్లు పుట్టుకొచ్చారని కాదు. గత ప్రభుత్వంలోనూ మహిళలపై కిరాతకాలు జరిగాయి. దిశ పోలీస్‌స్టేషన్లు, యాప్ అన్నా ఘోరాలు నిరాటంకంగా జరిగాయి. ప్రస్తుత ప్రభుత్వం వల్లిస్తున్న ఫాస్ట్ ట్రాక్, స్పెషల్ కోర్టులు, నేరస్తులపై ఉక్కుపాదం వంటివి కూడా ఆ కోవలోనివే. అప్పుడూ ఇప్పుడూ మహిళలే సమిధలవుతున్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 30 వేల మంది మహిళలు, పిల్లలు అదృశ్యమయ్యారని జనసేనాని ప్రకటించినా , తాను పాలనలోకొచ్చాక ఆ విషయాన్ని మర్చిపోయారని అనిపిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో స్త్రీలపై జరుగుతున్న దుర్మార్గాలపై మౌనం వహించడం ఎవరికీ మంచిది కాదు. స్త్రీలను బతకనివ్వని చెరబట్టే విపత్కర రోజులు దాపురించాయి. మహిళలకు రక్షణ కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. ప్రజలు కూడా చైతన్యం కావాలి. తమపక్కనేం జరుగుతుందో గమనించాలి. అత్యాచార ఘటనలు జరక్కుండా ఓ కన్నేయాలి. దుండగులను దునుమాడాలి. ప్రజలు మేల్కొంటే ఎంతటి రాక్షసులైనా తుదముట్టించవచ్చు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం 7 నవంబర్ 2024





# రివర్స్ ఇమేజ్ సెర్చ్ ఆప్షన్

## వాట్సాప్‌లో మరో సౌకర్యం



వాట్సాప్ యూజర్ల భద్రతను దృష్టిలోఉంచుకొని ఎప్పటికప్పుడు వారికి మెరుగైన ఫీచర్లు అందించడం జరుగుతోంది. అలాగే భద్రత పరంగా అనేక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లను తీసుకొస్తూనే ఉంది. స్పామ్ కాల్స్‌కు చెక్ పెట్టేందుకు పలు సదుపాయాల్ని తీసుకొచ్చిన ఎలాట్‌ఫామ్ తాజాగా ఇమేజ్‌ల మూలాలను గుర్తించే పనిలో పడింది. దీనికోసం రివర్స్ ఇమేజ్ సెర్చ్ సదుపాయాన్ని ప్రవేశపెట్టింది. వాట్సప్‌లోని చిత్రాల కోసం మెసేజింగ్ యాప్ ఆప్షన్‌ను తీసుకొచ్చింది. దీని సాయంతో వాట్సప్‌లోనే నేరుగా ఇమేజ్ గురించి సెర్చ్ చేయొచ్చు. ప్లాట్‌ఫామ్‌లో నేరుగా ఈ ఆప్షన్ అందుబాటులో ఉంటుంది కాబట్టి.. ఇతర యాప్ లేదా బ్రౌజర్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. వాట్సప్ ద్వారా షేర్ చేసే కంటెంట్‌కు పారదర్శకతను మెరుగుపరచడమే ఈ ఫీచర్ లక్ష్యం. వాట్సప్ చాట్‌లో ఇమేజ్‌ని ఓపెన్ చేయగానే పైన కుడివైపున త్రీ డాట్స్ మెనూ కనిపిస్తుంది. దాన్ని క్లిక్ చేయగానే పలు ఆప్షన్లు దర్శనమిస్తాయి. దాన్ని క్లిక్ చేయగానే ఒక పాపప్ ఓపెన్ అవుతుంది. అందులో క్లిక్ చేసి రివర్స్ ఇమేజ్ సెర్చ్‌ను మొదలుపెట్టొచ్చు. అయితే ఇలా వెబ్ సెర్చ్ కోసం గూగుల్‌కు పంపే ఫొటోలు గోప్యంగా ఉంటాయని, మెటాతో షేర్ అవ్వవంటూ వాబీటా ఇన్ఫో స్పష్టం చేసింది. ఇక ఇమేజ్ గురించి సెర్చ్ చేయగానే దానికి సంబంధించిన మూలం, ఆ ఫొటో ఎక్కడినుంచి వచ్చింది, ఆన్‌లైన్‌లో ఈ ఫొటో వినియోగించిన ఇతర సందర్భాలు.. ఇలా అన్నీ కనిపిస్తాయి. అంతేకాదు ఆ ఫొటోను ఎడిట్ చేశారా, తప్పుదారి పట్టించేలా మార్చాలా అనే విషయాన్ని కూడా తెలుసుకోవచ్చు. కచ్చితత్వాన్ని అంచనావేయడం సులభతరం కానుంది. మొదటి బీటా యూజర్లకు ఈ ఫీచర్ అందుబాటులోకి రానుందని వాబీటా ఇన్ఫో తన బ్లాగ్‌లో పంచుకుంది. సంబంధిత ఫొటోను పోస్ట్ చేసింది. రానున్న వారాల్లో ఇది అందరికీ అందుబాటులోకి రానుందని వెల్లడించింది.

# వచ్చేది మళ్లీ మా ప్రభుత్వమే



- ఈ ప్రభుత్వం అశాశ్వతం.. మేమే శాశ్వతం
- ఆడించినట్లు ఆడితే చర్యలు తీసుకుంటాం
- కెటిఆర్ ఘాటు హెచ్చరికలు

**హైదరాబాద్, నవంబర్ 6 :** ఈ ప్రభుత్వం అశాశ్వతం..మేమే శాశ్వతం..మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే.. అధికారులు ఒళ్లు ద్దర పెట్టుకుని పని చేయాలి. సిఎం రేవంత్ పదవి ఊడడం ఖాయం. ఆయన ఆడించినట్లు ఆడితే తరవాత మూల్యం చెల్లంఇచుకోక తప్పదు.. అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆడించినట్లు ఆడితే ఉన్నతాధికారుల ఉద్యోగాలు ఊడగొ డుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్చరించారు. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,మెగా కృష్ణారెడ్డిలు తెలంగాణను దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.. నీటి ప్రాజక్టుల పేరుతో ముఖ్యమంత్రి భారీ స్కాంలకు తెర తీశారని, మంత్రి పొంగులేటి రాఘవ కన్‌స్ట్రక్షన్స్, మెగా కృష్ణారెడ్డి కంపెనీలు పంచుకుంటున్నాయని విమర్శించారు. దీనిపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ఎందుకు మాట్లాడటం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. భారీ స్కాంలు జరుగుతుంటే.. కేంద్ర ప్రభుత్వం ఏం చే స్తోందని నిలదీశారు. క్యాబినెట్‌లో ఉంటే మంత్రి పొంగులేటి కంపెనీకి కాంట్రాక్టులు ఎలా ఇస్తారన్నారు. పొంగులేటి జైలుకు పోవటానికి రెడీగా ఉండాలన్నారు. వాళ్ళు, ఈళు ్ళ జైలుకు పోతారని చెప్పటానికి పొంగులేటి ఎవరని ప్రశ్నించారు. పొంగులేటి ఏమైనా హోంమంత్రినా.. అని అన్నారు. బాంబులు పేల్చుడు కాదు.. ముందు పొంగులేటి జైలు పోవటానికి రెడీగా ఉంటాలని కేటీఆర్ అన్నారు. మూసీ ప్రాజెక్ట్ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆగమాగం అవుతున్నారని, మూసీ ప్రాజెక్ట్ కాంట్రాక్టు సైతం మెగా కృష్ణారెడ్డికి చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీకి ఇవ్వనున్నారని అన్నారు. మహారాష్ట్ర, ఢిల్లీకి మూటలు వెళ్తున్నాయని, తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్‌లను ప్రజాక్షేత్రంలో ఎదుర్కొంటామని, పొంగులేటిపై ఈడీ రైడ్స్ జరిగితే చర్యలు ఎందుకు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరం నీళ్లను గండి పేటలో కలిపి మూసీలోకి పంపిస్తారంట.. దీనికోసం 5,500 కోట్లు ఖర్చు చేస్తారంట.. ఇది మరొక కుంభకోణమని కేటీఆర్ ఆరోపించారు. కొండ పోచమ్మ సాగర్ నుంచి గోదావరి నీళ్లను హైదరాబాద్ తెచ్చేందుకు 11వందల కోట్లతో ఖర్చుతో అన్ని సిద్ధం చేశామని తెలిపారు. కానీ పెద్ద ఎత్తున కుంభకోణం చేసేందుకే దీన్ని 5,500 కోట్లకు పెంచారని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అన్న మేఘా సంస్థకే ఇవ్వటానికి అన్ని ఒప్పందాలు కుదుర్చుకున్నారని చెప్పారు. ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్లు రేవంత్ రెడ్డి చెప్పినట్లు సంతకం పెడితే మేము అధికారంలోకి వచ్చాక విచారణ తప్పదని.. వాళ్ల ఉద్యోగాలు ఊడటం ఖాయమని హెచ్చరించారు. ఎక్కడ బిడ్ లు చేస్తున్నారో ఆ సంస్థ పేరు కూడా మాకు తెలుసని చెప్పారు.. ఆరు గ్యారంటీలకు, హామీలు అమలు చేసేందుకు, ఉద్యోగులకు డీఏ ఇచ్చేందుకు కూడా పైసలు లేవని రేవంత్ రెడ్డి అన్నారని కేటీఆర్ తెలిపారు. కానీ మూసీ ప్రాజెక్ట్ కోసం మాత్రం ఆగమేఘాల మీద పనులు చేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. దాన్ని కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అయిన మేఘా ఇవ్వటానికి అన్ని సిద్ధం చేసుకున్నారని మండిపడ్డారు. ఇప్పటికే మన వద్ద నుంచి మహారాష్ట్ర కు మూటలు పోయాయని.. ఢిల్లీకి కూడా ఈ కంపెనీ ద్వారా మూటలు పంపిస్తారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈస్ట్ ఇండియా కంపెనీ అని నువ్వు అన్న సంస్థ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం కుంభకోణాలను ముందే ప్రజలకు వివరిస్తున్నానని తెలిపారు. ఎందుకు మీరు ఈ దోపిడీలు చేస్తున్నారో మాకు తెలుసని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లు చేస్తే అధికారుల ఉద్యోగాలు కూడా రేవంత్ రెడ్డి ఉద్యోగం పోయినట్లు పోతుందని హెచ్చరించారు. కేబినెట్‌లో కూర్చున్న మంత్రి పొంగులేటికి సంబంధించిన కంపెనీకి ఈ పనులు ఇస్తారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే నిబంధన ఉందన్న విషయమన్న అసలు తెలుసా అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డికి సహాయ మంత్రి అయిన బండి సంజయ్ ఎందుకు దీని మీద మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మోదీ ఇతర రాష్ట్రాల్లో తెలంగాణ గురించి మాట్లాడతాడు. కానీ ఇక్కడ ఎలాంటి చర్యలు ఉండవని విమర్శించారు. బావమరిదికి అమృత్ టెండర్లు.. మేఘా, రాఘవ సంస్థలకు ప్రాజెక్టులను రేవంత్ రెడ్డి పంచుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ఈ దేశంలో చట్టాలు ఉన్నాయా? ఇంత బహిరంగంగా దోపిడీ చేస్తుంటే ఈడీ లు విజిలెన్స్ లు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ మీదికి మాత్రమే ఈడీ, విజిలెన్స్ అంటూ వస్తారా అని నిలదీశారు. పొంగులేటి ఇంటిపై ఈడీ దాడులకు సంబంధించి వాళు ్ల మాట్లాడారు.. వీళ్లు మాట్లాడారు ఎందుకు అని ప్రశ్నించారు. కోహినూర్ హోటల్ లో అదానీ కాళ్లు మొక్కి ఏం కాకుండా పొంగులేటి బతిమిలాడుకున్నాడని వ్యాఖ్యానించారు. అమృత్ టెండర్లను సీఎం తన బావమరిదికి ఇచ్చిన విషయంలో కేంద్రం సంస్థలు ఎందుకు విచారణ జరపటం లేదు.. సీవీసీ ఏం చేస్తోందని ప్రశ్నించారు. మేఘా సంస్థ చేసిన పనికి దేశమంతా బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అన్నారు. పొంగులేటి అరెస్ట్ అవుతాడంటూ అందరి జాతకాలు చెబుతున్నాడు. నువ్వు ఎప్పుడు జైలుకు వెళ్తావో చూసుకో అని కేటీఆర్ సెటైర్ వేశారు. నీ కంపెనీకి కనీసం ఆఫీస్ ఆఫ్ బెన్ ఫిట్ అని కూడా పట్టించుకోకుండా ఏ విధంగా పనులు కట్టబెడతారని ప్రశ్నించారు. గోదావరి నీళ్లను హైదరాబాద్ కు తెచ్చేందుకు రూ. 11 వందల కోట్లతో అయిపోయే దానికి రూ. 5500 కోట్ల భారీ స్కాం చేయబోతున్నారని ఆరోపించారు. ఎన్నికలప్పుడు మాట్లాడటం కాదని.. ఆర్ఆర్ ట్యాక్స్ అన్నారు కదా.. చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రధాని మోదీని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడ నిరాటకంగా ఆర్ ఆర్ ట్యాక్స్ తో పాటు బిల్డర్ల నుంచి గజానికి వంద వసూలు చేస్తున్నారని తెలిపారు. అయినా కేంద్రం ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ఇంత అరాచకంగా కుంభకోణాలకు పాల్పడుతుంటే ఏం చేస్తున్నారని నిలదీశారు. సుంకిశాల ప్రమాదానికి సంబంధించిన కమిటీ రిపోర్ట్ ను బయట పెట్టటంతో ఇప్పుడు ఆ కమిటీ రిపోర్ట్ ను రేవంత్ రెడ్డి తారుమారు చేసిన చేస్తారని ఆరోపించారు. వెంటనే ఆ రిపోర్ట్ ను బయటపెట్టాలని అన్నారు. లేదంటే ఆ కమిటీ రిపోర్ట్ ను ఏదో చేస్తారని అనుమానం వ్యక్తం చేశారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు మేఘా ఇంజనీరింగ్ సంస్థకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రయోజనం కోసం మేడిగడ్డలో ఓ పర్రెను పట్టుకొని లక్ష కోట్ల కుంభకోణం అన్నారని కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు మేడిగడ్డ పర్రె విషయంలో ఈ అరాచక శక్తులే ఏదో కుట్ర చేశారని తన అనుమానం అని అన్నారు. మేడిగడ్డ వద్ద ఇప్పటికీ రిపేర్లు చేయకుండా అది కొట్టుకుపోవాలనే చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ గొట్టంగాళ్లకు భయపడేవాడు ఎవడు లేడు. వీళ్ల అక్రమసంబంధం బయటపెడుతాం. అన్ని ఒక్కటే రోజు బయటపెడితే ఇవాళే దీపావళి పండుగ అయిపోతది. ఇంకా రాయదుర్గంలో 84 ఎకరాలు, ఐవీఆర్సీఎల్ కంపెనీ వ్యవహారాలు.. ఒక్కొకటిగా వీళ్ళ బట్టలు అన్ని విప్పి నగ్నంగా నిలబెట్టే బాధ్యత మా పార్టీది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# రాజకీయ లబ్ధి కోసమే కులగణన

## ఇచ్చిన హామీలను అమలు చేయరెందుకు
## కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఏలేటి



**హైదరాబాద్,నవంబర్6 :** భాజపా కులగణనకు వ్యతిరేకం కాదని ఆ పార్టీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. కేవలం కాంగ్రెస్ రాజకీయ లబ్ధి కోసమే కులగణన చేస్తున్నారని ఆయన విమర్శించారు. దీనిపై ప్రభుత్వానికి స్పష్టత ఉందా అని ప్రశ్నించారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన 21 హామీలు నెరవేర్చారా? అని నిలదీశారు. వాటిని నెరవేర్చకుండా కులగణన పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ చేసిన కుటుంబ సర్వేను పబ్లిక్ డొమైన్‌లో పెట్టకపోవడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. అది ఏమయ్యిందో ఎందుకు నిలదీయడంలేదన్నారు. 42శాతం శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు ఎందుకు అమలుచేయడం లేదన్నారు. ప్రభుత్వం కోర్టుల పేరు మీద తప్పించుకునే ప్రయత్నం చేస్తోంది. మంత్రి పదవుల్లో ఎంతమంది బీసీలున్నారని నిలదీసారు. ప్రభుత్వానికి రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదు. కులగణనపై శ్వేతపత్రం విడుదల చేయాలి. స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కులగణన చేపడుతున్నారా? రూ.20 వేల కోట్ల బీసీ సబ్ ఎ÷-లాన్ నిధులను ప్రభుత్వం విడుదల చేయాలి. సమగ్ర సర్వే పేరుతో గతంలో కేసీఆర్ మోసం చేస్తే, కులగణన పేరుతో రేవంత్ సర్కార్ మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తోంది. ఇటీవల రాష్ట్రానికి రాహుల్ గాంధీ వచ్చారు. ఆయనకు కులగణన గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా? కుల గణనపై ఓపెన్ డిబేట్‌కు ముఖ్యమంత్రి సిద్ధమా అంటూ ప్రశ్నించారు. అందులో పాల్గొనేందుకు ఎక్కడికి రమ్మంటారో ఆయన చెప్పాలని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సవాల్ విసిరారు. కాగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా డైవర్షన్ స్కీములపై ఆధారపడుతోందని అన్నారు.

# ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారం

## అక్రమాలపై కూపీ లాగుతున్న ఎసిబి

**హైదరాబాద్,నవంబర్6 :** ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో ఏసీబీ దూకుడు పెంచింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా-ఈ రేసింగ్ అక్రమాలపై ఏసీబీ ఇప్పటికే విచారణ చేపట్టింది. ఈ కేసులో రెగ్యులర్ ఎంక్వయిరీని మొదలుపెట్టింది. అక్రమాలు ఎలా జరిగాయి అనేదానిపై ఏసీబీ విచారణ జరుపనుంది. రెండు రోజుల్లో కేసు నమోదు చేసి నోటీసులు ఇచ్చి విచారించే అవకాశం ఉంది. ఫార్ములా-ఈ రేసింగ్ సంబంధించి రూ.55 కోట్లు విదేశీ సంస్థలకు చెల్లించినట్లు ఏసీబీ గుర్తించింది. మునిసిపల్ శాఖ వద్ద ఉన్న రికార్డుల ఆధారంగా ఆయా విదేశీ సంస్థలు, ప్రతినిధులకు ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేయనున్నారు. రేస్ నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన గత ప్రభుత్వ పెద్దలకు కూడా నోటీసులు పంపించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ రేస్‌లో చోటుచేసుకున్నఅక్రమాలపై విచారణకు అవినీతి నిరోధక శాఖకు ప్రభుత్వం అనుమతిచ్చిన విషయం తెలిసిందే. ఈ రేస్‌లో రూ.55 కోట్లు అక్రమాలు జరిగినట్లు గుర్తించిన మున్సిపల్ శాఖ ఏసీబీకి ఫిర్యాదు చేసింది. న్యాయపరమైన అంశాలను పరిశీలించిన తర్వాత వచ్చే వారం నుంచి కేసుతో సంబంధం ఉన్నవారందరికీ విడివిడిగా నోటీసులు ఇచ్చి, విచారించి స్టేట్‌మెంట్లు రికార్డు చేయనున్నారు. 2023 ఫిబ్రవరి 11న హైదరాబాద్‌లో హుస్సేన్‌సాగర్ చుట్టూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 2.8 కి.మీ. ట్రాక్‌లో మొదటి ఫార్ములా-ఈ కార్ల పోటీ జరిగింది. దేశ, విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో అభిమానులు హాజరయ్యారు. ఇది విజయవంతం కావడంతో 2024 ఫిబ్రవరి 10న రెండోసారి అక్టోబరులో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకోసం ఎంఏయూడీ రూ.55 కోట్లు చెల్లించింది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్ములా ఈ రేస్ నిర్వహణలో అక్రమాలు జరిగినట్లు గుర్తించింది. ఆర్థిక శాఖ, ఇతర విభాగాల నుంచి ముందస్తు అనుమతులు లేకుండానే విదేశీ సంస్థలకు రూ.55 కోట్లు చెల్లించినట్లుగా తేల్చింది. ఈ రేసింగ్‌లో జరిగిన అక్రమాలపై విచారణకు అనుమతి కోరుతూ ప్రభుత్వానికి ఏసీబీ లేఖ రాసింది. దీనిని పరిశీలించిన అనంతరం కేసు నమోదు చేసి విచారణ చేపట్టేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# ఢిల్లీలో పరిస్థితి దారుణం

## రోజురోజుకూ గాలిలో తగ్గుతున్న నాణ్యత



**న్యూఢిల్లీ, నవంబర్ 6 :** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతోంది. రోజురోజుకూ కాలుష్యం తీవ్రమవుతోంది. కాలుష్యం కారణంగా ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా.. మరో వైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు. యయునా నదిలో కాలుష్య స్థాయి విపరీతంగా ఉన్నది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. దేశ రాజధాని నగరంలో బుధవారం ఉదయం 8 గంటల సమయంలో గాలి నాణ్యత సూచి 358గా నమోదైంది. అలీపూర్‌లో ఏక్యూఐ 372గా, బావన ప్రాంతంలో 412, ద్వారకా సెక్టార్ 8లో 355, ముంద్కాలో 419, నజాఫ్‌గఢ్ ప్రాంతంలో 354, న్యూ మోతి భాగ్‌లో 381, రోహిణిలో 401, పంజాబి బాగ్‌లో 388, ఆర్కేపురంలో 373గా ఏక్యూఐ నమోదైంది. ఆయా ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచీ అధ్వాన స్థితిలో ఉన్నట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పేర్కొంది. కాలుష్యం నేపథ్యంలో విజిబులిటీ సైతం తగ్గింది. పలు ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్మేసింది. వివేక్ విహార్, ఆనంద్ విహార్, ఇండియా గేట్ తదితర ప్రాంతాల్లో 500 మీటర్ల వరకు దృశ్యమానత తగ్గింది. పెరుగుతున్న కాలుష్యంతో ప్రజల కళ్లల్లో మంటలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులుపడుతున్నారు. ఈ క్రమంలో వైద్య నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు. గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్న వారు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచిస్తున్నారు. ఇంట్లోనే ఉండి యోగా, ప్రాణాయామం చేయాలని సూచిస్తున్నారు. ఢిల్లీలో వాయుకాలుష్యం పెరుగుతోందని ఢిల్లీ ప్రభుత్వ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్ రాయ్ పేర్కొన్నారు. కాలుష్యాన్ని తగ్గించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందన్నారు. కాలుష్య స్థాయిని తగ్గించేందుకు సంబంధిత ఏజెన్సీలన్నీ చురుగ్గా పని చేస్తున్నాయని.. కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో శీతాకాల కార్యాచరణ ప్రణాళిక కింద వివిధ శాఖలు, ఏజెన్సీలు చేస్తున్న పనులను మంగళవారం సమీక్షించనున్నట్లు గోపాల్ రాయ్ పేర్కొన్నారు. ఇందులో అవసరాన్ని బట్టి తగిన చర్యలు తీసుకునేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నారు. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు. అయితే, గత కొంతకాలంగా ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాదకరంగా మారుతోన్న విషయం తెలిసిందే. పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలపెట్టడానికి తోడు.. మంచు రాజధానిని కమ్మేయడంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. కాలుష్య నియంత్రణకు పాలకులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండటం లేదు. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఈ కారణంగా నగర వాసులు తీవ్ర అనారోగ్య సమస్యలకు గురికావాల్సి వస్తోంది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం 7 నవంబర్ 2024





# అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్



**భారీమెజార్టీతో రెండోసారి గెలుపు**
**కమలా హ్యారిస్‌పై ఆధిక్యం ప్రదర్శన**
**నాలుగేళ్ల విరామం తరవాత మళ్లీ వైట్‌హౌజ్‌కు రాక**
**ట్రంప్‌కు కలిసి వచ్చిన బైడెన్ వైఫల్యాలు**

న్యూయార్క్,నవంబర్ 6 : అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. ఎన్నికల పోరులో ఎదురీది విజయం సాధించారు. అమెనికన్లను ఆకట్టుకుని విజేతగా నిలిచారు. అమెరికాలోని పత్రికలు జరిపిన సర్వేలన్నీ ఆయనకు వ్యతిరేకమని తేల్చినా.. ప్రజలు మాత్రం అండగా నిలిచారు. కొంత విరామంతో ఒక అభ్యర్థి అమెరికా అధ్యక్ష స్థానంపై తిరిగి కూర్చోవడం 131 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. అంతేకాదు.. ఎన్నికలకు ముందు కోర్టు కేసులు ఇబ్బంది పెట్టినా ఏమాత్రం వెనక్కి తగ్గకుండా చివరి వరకూ పోరాడారు. 2016 నాటి ఫలితాలకు భిన్నంగా ఈసారి పాపులర్ ఓటు కూడా ట్రంప్‌నకే లభించింది. ఆయనకు దాదాపు 51 శాతానికి పైగా ఓట్లు లభించగా.. ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ 47 శాతం వద్దే ఆగిపోయారు. సంప్రదాయ రిపబ్లికన్ రాష్ట్రాలను నిలబెట్టుకోవడంతో పాటు.. గంపగుత్తగా స్వింగ్ స్టేట్స్ ఏడింటా ట్రంప్ హవా నడిచింది. ముఖ్యంగా అమెరికాలో ద్రవ్యోల్బణం, ఉద్యోగాలు, వేతనాలు, అక్రమ చొరబాట్లు వంటి అంశాలు ఈ ఎన్నికల్లో తిరుగులేని విధంగా ప్రభావాన్ని చూపాయి.అరబ్, ముస్లింలు అధికంగా ఉన్న జార్జియాలో ఈసారి మొదటి నుంచి కమలా హారిస్ వెనుకంజ లోనే ఉన్నారు. గతంలో ఇక్కడ బైడెన్ హవా నడిచింది. కానీ, గాజా యుద్ధం విషయంలో డెమోక్రాట్ల వైఖరిపై వీరు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వీరిని బుజ్జగించేందుకు కమలా హారిస్ ప్రచారం చివరిలో కూడా తాను గాజాలో శాంతిని నెలకొల్పేందుకు వీలైనంతగా యత్నిస్తానని హామీ ఇచ్చారు. అదేమీ పెద్దగా ఫలితం చూపలేదు. మరో వైపు ట్రంప్ తాను అధికారంలోకి వస్తే వారం రోజుల్లో యుద్ధాన్ని ఆపేస్తానని హామీ ఇచ్చారు. దీనికి తోడు ఆయన హయాంలో అఫ్గాన్ యుద్ధాన్ని ఆపడం, మరే కొత్త యుద్ధంలోనూ అమెరికా తలదూర్చకుండా ఉండటం కూడా సానుకూలంగా మారింది. ట్రంప్ మద్దతుదారులు వలస అంశానికే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఈ విషయాన్ని ఏపీ ఓట్ కాస్ట్ ప్రజాభిప్రాయ సేకరణ కూడా వెల్లడించింది. వాస్తవానికి ఉత్తర అమెరికాలో అక్రమ వలసదారులు పెద్ద సమస్యగా మారారు. ఈ విషయాన్ని ట్రంప్ బలంగా వాడుకొన్నారు. జార్జియాలోని ప్రచారంలో మాట్లాడుతూ ఏకంగా 1798 నాటి ఎలియన్ ఎనిమీస్ యాక్ట్‌ను తాను మళ్లీ తెరపైకి తెస్తానని హామీ ఇచ్చారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్, జర్మనీ, ఇటలీ వాసులను కట్టడి చేయడానికి దీనిని వాడేవారు. దీని ప్రకారం అక్రమ వలసదారులు అమెరికన్లను హత్య చేస్తే .. వారికి మరణదండన విధిస్తారు. ట్రంప్ విదేశాంగ విధానంలో యుద్ధాలకు పెద్దగా ప్రాధాన్యం లేకపోవడం ఓటర్లను ఆకర్షించిన అంశం. ఇప్పటికే ఉక్రెయిన్, గాజా యుద్ధాల్లో ఆ దేశం పాత్ర ఎక్కువగానే ఉంది. ముఖ్యంగా కీవ్‌ను కాపాడేందుకు బిలియన్ల డాలర్ల సొమ్ము ఇవ్వడం సగటు అమెరికా వాసికి నచ్చలేదు. ట్రంప్ అధికారంలో ఉంటే రష్యాతో సరిగ్గా డీల్ చేసేవారని స్వింగ్ స్టేట్స్‌లో నిర్వహించిన సర్వేల్లో ఓటర్లు అభిప్రాయపడ్డారు. చైనా విషయంలో బైడెన్ అత్యంత బలహీనంగా కనిపించారు. మరోవైపు గతంలో ఏ నిర్ణయాన్ని అయినా రెండో ఆలోచన లేకుండా స్థిరంగా తీసుకోవడం ట్రంప్‌నకు స్ట్రాంగ్ మ్యాన్ ఇమేజ్ తీసుకొచ్చింది. ట్రంప్‌ను విజయతీరాలకు చేర్చిన బలమైన అంశాల్లో ఆర్థిక వ్యవస్థ నిర్వహణ కూడా ఒకటి. 2020లో బైడెన్ అధికారం చేపట్టాక తీసుకొన్న నిర్ణయాలతో అమెరికా చాలా కాలం ద్రవ్యోల్బణం కారణంగా ధరల పెరుగుదలతో అవస్థపడింది. అప్పట్లో బైడెనామిక్స్ అంటూ డెమోక్రాట్ల విధానాలను హేళన చేసే పరిస్థితి తలెత్తింది. బైడెన్ పాలసీల కారణంగా తాము అవస్థలు పడ్డామని చాలా మంది ఓటర్లు వెల్లడించారు. ట్రంప్‌నకు అమెరికాలోని గ్రామీణ ఓటర్ల నుంచి బలమైన మద్దతు ఉంది. సర్వేలు ఎన్ని చెప్పినా అయోవా వంటి రాష్ట్రాల్లో ఆయనే విజయం సాధించడానికి ఇదే కారణంగా నిలిచింది. ఇక జార్జియా, కెంటకీ, నార్త్ కరోలినాల్లో ఇదే ఆయనకు ఆధిక్యం తీసుకొచ్చింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ చేసిన డొనాల్డ్ ట్రంప్ భారీ విజయం దిశగా దూసుకెల్లారు. ఇప్పటికే ఆయన 300కుపైగా ఎలక్టోర్స్‌లో ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి 277 ఎలక్టోర్స్‌లో విజయం సాధించారు. గట్టి పోటీ ఇస్తారు అనుకున్న డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ కేవలం 226 ఎలక్టోర్స్ వద్ద ఉండిపోవాల్సి వచ్చింది. ఇంకా ఫలితం రావాల్సిన 35 ఎలక్టోర్స్‌లో కూడా ట్రంప్ హవా కొనసాగుతోంది. అమెరికా ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి పార్లమెంట్‌లో భారీ మెజారిటీ వచ్చింది. సెనేట్‌లో మెజార్టీ రిపబ్లికన్ అభ్యర్థులు విజయం సాధించారు. రిపబ్లికన్ పార్టీకి చెందిన 51 మంది, డెమొక్రటిక్ పార్టీకి చెందిన 42 మంది అభ్యర్థులు విజయం సాధించారు. ఫాక్స్ న్యూస్ నివేదిక ప్రకారం, రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ 270 ఎలక్టోరల్ ఓట్ల మెజారిటీ మార్కును అధిగమించారు. యునైటెడ్ స్టేట్స్ తదుపరి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. మెరికాలోని ఏడు స్వింగ్ రాష్ట్రాల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఆధిక్యం చూపారు. ఏపీ ట్రెండ్స్ ప్రకారం పెన్సిల్వేనియా, మిచిగాన్, విస్కాన్సిన్, జార్జియా, నెవాడా, అరిజోనా, నార్త్ కరోలినాలలో ట్రంప్ పైచేయి సాధించారు. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఇప్పటి వరకు 24 రాష్ట్రాల్లో విజయం సాధించారు. ఇంకా 5 రాష్ట్రాల్లో ఆధిక్యంలో ఉన్నారు. ఆయన ప్రత్యర్థి డెమొక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్ 17 రాష్ట్రాల్లో విజయం సాధించారు. డొనాల్డ్ ట్రంప్‌కు మెజారిటీ వచ్చిన వెంటనే ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల అధినేతల శుభాకాంక్షలు చెబుతున్నారు. ఎల్ సాల్వడార్ అధ్యక్షుడు నయీబ్ బుకెలే శుభాకాంక్షలు తెలిపారు. 'అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌కు అభినందనలు. దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించి, మార్గదర్శకత్వం చేస్తాడు' అని అన్నారు.

# సర్వేతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది



- సర్వేతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది
- దుష్ప్రచారాలను నమ్మొద్దని హితవు
- జీహెచ్ఎంసీలో ప్రారంభించిన మంత్రి పొన్నం


హైదరాబాద్, నవంబర్ 6 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన తెలంగాణ వ్యాప్తంగా ప్రారంభమైంది. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సర్వేను ప్రారంభించారు. సర్వే రిపోర్ట్ ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారుకానున్నాయి. కుల గణన అనంతరం పంచాయితీ ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో రేవంత్ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి ప్రారంభించారు. ఎన్యుమరేటర్లకు సర్వే కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నుంచి సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుందని.. 150 ఇండ్లకు ఒక ఎన్యుమరెటర్ సర్వే వివరాలు తీసుకుంటున్నారని తెలిపారు. మొదటి మూడు రోజులు ఇండ్లకు స్టిక్కర్ అంటిస్తారన్నారు. ఆ తర్వాత ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తారన్నారు. ఈ సర్వేకు ప్రజలంతా సహకరించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి 17 లక్షల 44 వేల ఇళ్లు ఉన్నాయని.. సర్వే కోసం 87 వేల 900 ఎన్యుమరెటర్లు నియమించామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 28 లక్షల ఇండ్లు ఉండగా 19 వేలకుపైగా ఎన్యుమరేటర్లు నియమించామని తెలిపారు. ఈ సర్వే ద్వారా వచ్చే డేటాతో అన్ని వర్గాల వారికి భవిష్యత్‌లో న్యాయం జరిగేలా చేస్తామన్నారు. కొందరు ఈ సర్వేను రాజకీయం చేయాలని చూస్తున్నారని.. వారి మాటలు ప్రజలు నమ్మొద్దన్నారు. సర్వేలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రతిపక్షాలు తనను అడగాలని అన్నారు. ప్రజల సహకారం ఉంటేనే సర్వే సక్సెస్ అవుతుందని తెలిపారు. అందరి సలహా సూచనలు తీసుకున్న తర్వాతనే సర్వే ప్రశ్నలు తయారు చేశామన్నారు. ఆధార్ కార్డు వివరాలు ఆప్షనల్ మాత్రమే అని స్పష్టం చేశారు. ఎలాంటి పత్రాల జిరాక్సులు ఇవ్వాల్సిన అవసరం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానిక మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ , హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, జీహెచ్ఎంసీ అధికారులు హాజరయ్యారు.గ్రేటర్ హైదరాబాద్‌లో సర్వే కోసం 18, 723 మంది ఇన్యుమరెటర్లు, 1870 మంది సూపర్ వైజర్లను ప్రభుత్వం నియమించింది. గ్రేటర్‌లో నేటి నుంచి 8 వరకు అంటే.. రెండు రోజుల పాటు మొదట ఇంటింటికి వెళ్లి సర్వే సమాచారాన్ని సిబ్బంది ఇవ్వనుంది.

# అరుదైన వ్యాధి ఇంజెక్షన్ రూ.16 కోట్లు



అమరావతి, నవంబర్ 6 : అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఓ చిన్నారికి సరైన సమయంలో చికిత్స అందించి వైద్యులు ప్రాణం పోశారు. పశ్చిమ బెంగాల్ చెందిన దిన్ ముమహ్మద్ అనే చిన్నారి గత కొద్ది కాలంగా స్పైనల్ మస్కులర్ అట్రోఫీ అనే అరుదైన జన్యు వ్యాధితో బాధపడుతున్నాడు. చిన్నారికి ఆరు నెలల వయస్సు ఉన్నప్పుడే అతని చేతులు, కాళ్లు కదపలేకపోవడం తన తల్లి గమనించింది. తల ఎత్తడం, కూర్చోవడం కూడా కాష్టంగా మారింది. దీంతో తల్లిదండ్రులు వైద్యులకు చూపించగా.. 'స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ' వ్యాధి ఉన్నట్లు గుర్తించారు. అరుదైన ఈ వ్యాధికి రెండేళ్లు నిండకుండా కొన్ని రకాల ఔషధాలు వాడితేనే చికిత్సకు వీలవుతుందని కోల్‌కతా వైద్యులు సూచించారు. ఈ వ్యాధిని నయం చేయాలంటే నొవార్టిన్ ఫార్మా తయారు చేసిన రూ.16 కోట్లు ఖరీదైన జొల్జెన్‌స్మా ఇంజక్షన్ తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అయితే, వారి వద్ద అంత డబ్బు లేకపోవడంతో.. దాతలు, ప్రభుత్వ సాయంతో తాజాగా బాలుడికి ఆ ఇంజక్షన్ ఇచ్చారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్య పరిస్థితి బాగానే ఉన్నట్లు కోల్‌కతా వైద్యులు తెలిపారు. ఎస్ఎంఏ.. స్పైనల్ మస్క్యులార్ ఆట్రొఫీ.. ఇదొక నరాల వ్యాధి. ఇది ప్రపంచంలోనే అత్యంత అరుదైన వ్యాధి. కండరాలు బలహీనంగా ఉండటం, శరీరంలోని ఏదో ఒక అవయవంలో కదలికలు లేకపోవడం దీని ప్రధాన లక్షణం. చికిత్స తీసుకోకుంటే అనారోగ్యం తీవ్రమై మంచానికే పరిమితమవ్వాల్సి ఉంటుంది. ఒక్కోసారి ప్రాణాలు కూడా దక్కవు. అయితే, ఈ వ్యాధికి చికిత్స చాలా ఖర్చుతో కూడుకున్నది. ఎస్ఎంఎన్ అనే జన్యువు లోపం వల్ల వస్తుంది. సాధారణంగా పుట్టిన ప్రతి వ్యక్తికి ఎస్ఎంఎన్ అనే జన్యువు ద్వారానే ఎస్ఎంఎన్ ప్రొటీన్ ఉత్పత్తి జరుగుతుంది. ఈ ప్రొటీన్ వల్ల వెన్నెముకలో ఉండే 'ఆంటీరియర్ హాన్' అనే నరాలకు సంబంధించిన కణాలు బలపడుతూ ఉంటాయి. అయితే, ఎస్ఎంఎన్ జన్యులోపం వల్ల సదరు ప్రొటీన్ ఉత్పత్తి అవసరమైనంత మేర జరగదు. దీనివల్ల వ్యాధి పీడితులైన పిల్లల్లో కాళ్లు, చేతులు, నడుము, మెడ భాగంలోని కండరాలు నిర్జీవంగా మారతాయి. ఫలితంగా ఆ పసిబిడ్డలు శాపగ్రస్థమైన బాల్యాన్ని అనుభవిస్తారు. ఈ వ్యాధిని నయం చేయాలంటే నొవార్టిస్ ఫార్మా తయారు చేసిన రూ.16 కోట్లు ఖరీదైన జొల్జెన్‌స్మా ఇంజక్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. ప్రపంచంలోనే ఇది అత్యంత ఖరీదైన ఔషధం. ఇది మనదేశంలో దొరకదు. విదేశాల నుంచి తెప్పించుకోవాల్సి ఉంటుంది. అయితే బిడ్డ పుట్టిన రెండేళ్ల లోపే దీన్ని తీసుకోవాలి.ఇది అంత ఈజీగా ఇవ్వరు. మెడికల్ ప్రిస్క్రిప్షన్, లేదా పిల్లల వైద్యుడి నుంచి ఒక లేఖను పంపితే వారు పరిశీలించి ఇంజక్షన్ ఇచ్చేందుకు అనుమతిస్తారు. ఇప్పటికే ఇలాంటి కేసులు మన దేశంలో చాలానే వెలుగు చూశాయి. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా విరాళాల ద్వారానే ఆ ఇంజక్షన్ తెప్పించుకుని తమ చిన్నారి ప్రాణాలను కాపాడుకున్నారు.

# కస్తూరిపై చర్యకు మాజీ మంత్రి డిమాండ్



**చెన్నై, నవంబర్ 6 :** తెలుగు ప్రజలను ఉద్దేశించి సినీ నటి కస్తూరి చేసిన వివాదాస్పద వ్యాఖ్యల వేడి ఇప్పట్లో చల్లారేలా కనిపించడం లేదు. రెండు కోట్ల మందికి పైగా తెలుగు ప్రజలను కించపరుస్తూ, అవమానించేలా మాట్లాడి, వారి మనోభావాలను దెబ్బతీసిన నటి కస్తూరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఎంకే ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి ఎ.రాజాతో పాటు పలు తెలుగు సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. అదేసమయంలో నటి కస్తూరిపై చెన్నై, మదురై పోలీస్ కమిషనరేట్ కార్యాలయాల్లో ఫిర్యాదులు కూడా చేశారు. ఇటీవల నగరంలో జరిగిన బీజేపీ రాష్ట్ర సీనియర్ నేతలు అర్జున్ సంపత్, గురుమూర్తి కలిసి సనాతన ధర్మ పరిరక్షణ పేరుతో ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో పాల్గొన్న నటి కస్తూరి ప్రసంగిస్తూ రాజుల వద్ద అంతఃపుర మహిళలకు సేవ చేసేందుకు తెలుగు ప్రజలు వచ్చారంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. వీటిపై పెను దుమారం రేగడంతో ఆమె వివరణ కూడా ఇచ్చారు. అయినప్పటికీ.. నిరసనజ్వాల చల్లారలేదు. ఈ విషయంపై తమిళగ నాయుడు మహాజన సంఘం ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి శృతి రమేష్, బోస్, రామమోహన రావు పాసరై తరపున ప్రభు కలిసి మదురై పోలీస్ కమిషనర్ లోకనాథన్‌కు వినతి పత్రం సమర్పించి, కస్తూరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, సేలంలో దేశీయ తెలుంగార్ మైనార్టీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు నాగ అరవిందన్ కూడా సినీ నటిపై చర్య తీసుకోవాలని చెన్నై పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయనున్నట్టు వెల్లడించారు. నగరానికి చెందిన సంఘ సేవకురాలు వీరలక్ష్మి కూడా చెన్నై పోలీస్ కమిషనరేట్‌లో ఫిర్యాదు చేశారు. తెలుగు ప్రజల మనోభావాలను కించపరిచేలా మాట్లాడటమే కాకుండా ఎన్నో దశాబ్దాలుగా సోదరభావంతో మెలుగుతున్న తమిళ, తెలుగు ప్రజల మధ్య చిచ్చుపెట్టేలా నటి కస్తూరి వ్యాఖ్యలు చేశారన్నారు.రెండు భాషలకు చెందిన ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేలా మాట్లాడినందుకు కస్తూరిపై కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీఎంకే ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి ఎ.రాజా మాట్లాడుతూ.. నటి కస్తూరి కేవలం తెలుగు ప్రజలను మాత్రమే కాకుండా, మహిళలను కూడా కించపరిచేలా మాట్లాడారని, ఈ తరహా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అణగారిన వర్గాలకు చెందిన ప్రజలను నేరస్థులుగా చిత్రీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ద్రావిడ పాలనలో ఆర్య ఆధిపత్యాన్ని సహించే ప్రసక్తే లేదని రాజా స్పష్టం చేశారు.

# మామునూరు ఎయిర్‌పోర్టుకు ఇక మహర్దశ

**పూర్తిస్థాయి ఎయిర్‌పోర్టుగా నిర్మాణం**
**అధికారులతో మంత్రి కోమటిరెడ్డి సమీక్ష**

హైదరాబాద్, నవంబర్ 6 : మామునూరుకు ఇక మహర్దశ పట్టనుంది. దీనిని పూర్తిస్థాయి ఎయిర్ పోర్టుగా తీర్చి దిద్దాలని ప్రభుత్వం సంకల్పించింది. దీంతో ఈ ప్రాంత ప్రజల అవసరాలతో పాటు, పర్యాటకంగా మంచి ఫలితం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. వరంగల్‌లోని మామునూర్ ఎయిర్ పోర్ట్ కోసం భూసేకరణను త్వరితగతిన పూర్తిచేసి.. మూడేళ్లలో విమానాశ్రయాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. తాత్కాలిక ఏర్పాట్ల కన్నా భవిష్యత్ అవసరాలను దృష్టిలోపెట్టుకొని ఎయిర్ పోర్ట్ నిర్మాణపనులు పూర్తిచేయాలని సూచించారు. సచివాలయంలోని మంత్రి ఛాంబర్‌లో మామునూర్ ఎయిర్ పోర్ట్‌పై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతీ 15 రోజులకోసారి పనుల పురోగతిపై తాను సమీక్ష చేస్తానని మంత్రి తెలిపారు. విమానాశ్రయాన్ని నిర్మించి వదిలేయకుండా విమానాల రాకపోకలపై దృష్టిపెట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీ ఉన్నతాధికారులకు సూచించారు. వరంగల్ ఎయిర్ పోర్ట్‌ను ఉడాన్ పథకంతో అనుసంధానం చేసి ఇతర పెద్ద పట్టణాలతో రాకపోకలకు అనువుగా మార్చాలన్నారు. యునెస్కో సైట్ రామప్ప, భద్రకాళీ, వెయ్యిస్తంభాల దేవాలయం ఇతర కాకతీయ కట్టడాలతోపాటు టెక్స్ టైల్ పార్క్ అవసరాలు, భవిష్యత్ పరిశ్రమలకు అనుగుణంగా ఎయిర్ పోర్ట్‌ను తీర్చిదిద్దాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. స్థానిక నాయకులు, అధికారులతో కలిసి స్వయంగా మామునూర్‌కు వచ్చి ఎయిర్ పోర్ట్ స్థితిగతులను పరిశీలిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు.



ప్రతి అక్షరం - ప్రజల కోసం

రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

గురువారం 7 నవంబర్ 2024






# గోదావరి జలాల తరలింపులో కీలక నిర్ణయం

## గండిపేట, హిమాయత్ సాగర్‌లకు గోదావరి జలాల తరలింపు

## కేశవాపూర్ రిజర్వాయర్ టెండర్ రద్దు చేసిన ప్రభుత్వం



హైదరాబాద్,నవంబర్ 6 : గోదావరి ఫేజ్ 2లో భాగంగా హైదరాబాద్ శివార్లలో గత ప్రభుత్వం తలపెట్టిన కేశవాపురం రిజర్వాయర్ టెండర్ల విషయంలో సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. 2017లో ఇచ్చిన కేశవాపురం కాంట్రాక్టును రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గోదావరి జలాలను కొండపోచమ్మసాగర్ నుంచి కేశవాపురం రిజర్వాయర్‌కు అక్కడి నుంచి హైదరాబాద్‌కు తాగునీటి అవసరాల పేరిట గత ప్రభుత్వం ప్రాజెక్టును డిజైన్ చేసిన విషయం తెలిసిందే. మెఘా ఇంజనీరింగ్ కంపెనీకి ఇచ్చిన ఈ కాంట్రాక్టును రద్దు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ ఇంజనీరింగ్ విభాగం బుధవారం జీవో జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో కేశవాపురం రిజర్వాయర్.. అందులో భాగంగా చేపట్టే పనులకు అయ్యే దాదాపు రూ.2 వేల కోట్ల ఖర్చు ఆదా కానుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అదే ఖర్చుతో గోదావరి ఫేజ్ 2 స్కీమ్‌ను మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల వరకు పొడిగించి, హైదరాబాద్ గ్రేటర్ సిటీ తాగునీటి అవసరాలకు తాగునీటిని అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది. హైదరాబాద్‌కు 10 టీఎంసీల తాగు నీటిని సరఫరా చేయటంతో పాటు జంట జలాశయాలకు 5 టీఎంసీల నీటిని అందించేలా మల్లన్నసాగర్ నుంచి బహుళ ప్రయోజనాలుండేలా 15 టీఎంసీల నీటిని పంపింగ్ చేసే ప్రాజెక్టు చేపట్టాలని ఇటీవలే రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. త్వరలోనే ఈ పనులకు టెండర్లు పిలవాలని హైదరాబాద్ వాటర్ బోర్డ్ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాత టెండర్ల ప్రకారం ఎల్లంపల్లి నుంచి వచ్చే గోదావరి నీళ్లను మల్లన్నసాగర్ నుంచి కొండపోచమ్మ సాగర్‌కు అక్కడి నుంచి లిఫ్ట్ చేసి కేశవాపురం చెరువును నింపుతారు. కేశవాపురం చెరువును 5 టీఎంసీల నీటిని నిల్వ చేసే రిజర్వాయర్‌గా నిర్మించనున్నారు. అక్కడి నుంచి ఘన్‌పూర్ మీదుగా హైదరాబాద్‌కు 10 టీఎంసీల తాగునీటి అవసరాలకు సరఫరా చేసేలా ప్లాన్‌ను సిద్ధం చేశారు. అయితే ఆరేం÷–లద్దై పనులు ప్రారంభంకానీ పరిస్థితి. భూసేకరణ చిక్కులతో పాటు అనాలోచితమైన అలైన్మెంట్ కారణంగా పనులు ముందుకు సాగలేదు. గత ప్రభుత్వం అటవీ భూములు, రక్షణ శాఖ భూముల నుంచి ప్రాజెక్టును డిజైన్ చేయటం, ఎంచుకున్న పైపులైన్ రూట్ సరిగ్గా లేకపోవటంతో పనులు ముందుకు సాగలేదని రేవంత్ సర్కార్ చెబుతోంది. గత ప్రభుత్వం హయాంలో ఈ టెండర్లను మెఘా కంపెనీ దక్కించుకుంది. అయితే టెండర్లను దక్కించుకున్నప్పటికీ పనులు చేపట్టకుండా మేఘా కంపెనీ వదిలేసింది. 2017 నాటి ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం పనులు చేపట్టలేమని.. 2024 ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం అంచనాలను సవరించాలని మెఘా కంపెనీ ఇటీవలే ప్రభుత్వానికి లేఖ రాసింది. రేట్ల పెంపును తిరస్కరించటంతో పాటు ఇప్పటి వరకు పనులు చేపట్టని కారణంగా మెఘా కంపెనీకి కేటాయించిన టెండర్లను రద్దు చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తక్కువ ఖర్చుతో గ్రేటర్ సిటీకి తాగునీటి సరఫరాతో పాటు ఉస్మాన్ సాగర్?, హిమాయత్ సాగర్? నీటిని నింపేందుకు ఎక్కువ భాగం గ్రావిటీతో వచ్చేలా కొత్త అలైన్మెంట్ ప్రకారం పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

# ఏ కార్డులూ పోవు

## ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు యధాతథం

## శంకర్‌పల్లిలో సర్వేకు శ్రీధర్ బాబు శ్రీకారం



**రంగారెడ్డి, నవంబర్ 6 :** తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది. వివిధ జిల్లాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు సర్వేను ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సామాజిక, ఆర్థిక వివరాలను సేకరిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా శంకరపల్లిలో సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. విద్య, ఉపాధి, సామాజిక, రాజకీయ ఆర్థిక ప్రణాళికల కోసం సర్వే చేపట్టినట్లు తెలిపారు. రేషన్‌కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు పోతాయని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. దీని వల్ల ఎలాంటి కార్డులు పోవని స్పష్టం చేశారు. ఇంటింటి సర్వేకు ప్రజలందరూ సహకరించాలని శ్రీధర్‌బాబు కోరారు. ప్రభుత్వం ఇంటింటి సర్వే పేరుతో మహత్తర కార్యక్రమం చేపట్టిందని మంత్రి తెలిపారు. ప్రజల సహకారం ఉంటే కార్యక్రమాలు విజయవంతమవుతాయని చెప్పారు. ప్రజలు స్వచ్ఛందంగా సమాచారం ఇచ్చి సహకరించాల్సన్నారు. అందరి సలహాల మేరకు ప్రశ్నలు రూపొందించినట్లు పేర్కొన్నారు. ఇంటింటి సర్వేతో రాష్ట్రం రోల్‌మోడల్‌గా మారబోతుందని చెప్పారు. సర్వే సమయంలో ఎలాంటి పత్రాలు స్వీకరించరన్నారు.ఉన్న ఆస్తులెన్ని.. అప్పులెన్ని.. ఆదాయమెంత.. ఇంట్లో ఎంతమంది ఉంటారు.. ఎవరైనా విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లారా.. ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఇలా మొత్తం 75 రకాల ప్రశ్నలతో వివరాలు సేకరిస్తున్నారు. సర్వేలో కుటుంబ యజమాని, సభ్యుల వివరాలను నమోదు చేయడంతో పాటు కుటుంబంలోని ప్రతిఒక్కరి ఫోన్ నంబరు, వారుచేసే వృత్తి, ఉద్యోగ వివరాలను తీసుకుంటున్నారు. కుటుంబంలో ఎవరైనా విదేశాలకు లేదా ఇతర రాష్ట్రాలకు వెళ్తే ఏ కారణంతో వెళ్లారనేది కూడా చెప్పాలి. ఉన్నత చదువు లేదా ఉద్యోగం, వ్యాపారం, పెళ్లి లేదా ఇతర అవసరాలకు వెళ్లారా.. అని కుటుంబ యజమానిని గణకులు అడుగుతున్నారు. విదేశాల్లో యూకే, అమెరికా, గల్ఫ్, ఆస్ట్రేలియా, కెనడాలతో పాటు ఐరోపా దేశాలకు వెళ్లినట్లు చెబితే ఒక్కో దేశానికి ఒక ప్రత్యేక కోడ్ నమోదు చేస్తున్నారు. మరే దేశానికి వెళ్లినా ఇతర దేశం అనే కోడ్ నమోదు చేస్తున్నారు. తెలంగాణ నుంచి ఎందరు వలస వెళ్లారు.. ఏ కారణంతో బయటకు వెళ్లారనే సమగ్ర సమాచారం సేకరించడానికి ఈ ప్రశ్నలు రూపొందించి నట్లు తెలుస్తోంది.

# అమిత్ షాతో పవన్ కల్యాణ్ భేటీ

## మర్యాదపూర్వకంగానే కలిశామని వెల్లడి



న్యూఢిల్లీ,నవంబర్ 6 : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హస్తిన చేరుకున్నారు. తొలిసారి ఏపీ ఉపముఖ్యమంత్రి హోదాలో పవన్ కల్యాణ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి అమిత్ షాతో సమావేశమయ్యారు. దాదాపు 15 నిమిషాల పాటు అమిత్ షాతో పవన్ భేటీ అయ్యారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల అంశం ఇరువురి మధ్య చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా.. అంతకుముందు పవన్ మీడియాతో మాట్లాడుతూ అమిత్ షాతో మర్యాదపూర్వకంగానే సమావేశమవు తున్నామని తెలిపారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకూ ఢిల్లీ పెద్దలను కలవలేదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మర్యాదపూర్వకంగానే సమావేశమవుతున్నామని పవన్ వెల్లడించారు. ప్రభుత్వంలో ఉన్నాం కాబట్టి మరింత బాధ్యతగా ఉంటామన్నారు. అప్పుడైనా ఇప్పుడైనా బాధ్యతతోనే పర్యటనలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# సోయా పంటను కొనుగోలు చేయండి

## ఆందోళనకు దిగిన రైతులు

ఆదిలాబాద్,నవంబర్ 6 : సోయా పంటను కొనుగోలు చేయాలని రైతులు ధర్నా నిర్వహించారు. బేల సబ్ మార్కెట్ యార్డుకు రైతులు సోయాను తీసుకురాగా.. అధికారులు కొనుగోళ్లను నిరాకరించడంతో ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని అంతర్రాష్ట్ర రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. వారం రోజులుగా మార్క్‌ఫెడ్ అధికారులు కొనుగోలు చేయడం లేదని మండిపడ్డారు. బుధవారం కొనుగోళ్లను ప్రారంభించగా తేమ పేరిట మళ్లీ కొనుగోళ్లను నిలిపివేయడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులకు అండగా ఉండాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తేమ పేరిట రైతులను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. ఎలాంటి తేమ శాతం లెక్కించకుండా బేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ రఘునాథ్‌రావ్, ఎస్సై రాధిక రైతుల సమస్యలను తెలుసుకుని సంబంధిత మార్కెట్ అధికారులు పిలిపించి వారి సమస్యలు పరిష్కరించారు. దీంతో రైతులు ధర్నాను విరమించగా.. మార్కెట్ యార్డులో సోయా కొనుగోళ్లు యథావిధిగా కొనసాగాయి. ఈ ధర్నాలో రైతులు ఆడె శంకర్, సతీష్ పవార్, ప్రమోద్ రెడ్డి, జక్కుల మధుకర్, గుమ్ముల దశరథ్, వినోద్ పాల్గొన్నారు.

# సైబర్ నేరస్థులతో జాగ్రత్త

## ఆదమరిస్తే ఉన్నదంతా దోచేస్తారు

## సైబర్ సెక్యూరిటీ వార్షిక సమ్మిట్‌లో శ్రీధర్ బాబు

## సైబర్ నేరాలు 24 శాతం పెరిగాయన్న సిపి ఆనంద్



హైదరాబాద్,నవంబర్ 6 : టెక్నాలజీ పెరిగి నేటి సమాజంలో సైబర్ దాడులు పెరిగిపోతున్నాయని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి వారి జేబులు ఖాళీ చేయాలని కేటుగాళ్లు నిరంతరం కొత్త ఎత్తులు వేస్తున్నారని చెప్పారు. సైబర్ సెక్యూరిటీ వార్షిక సమ్మిట్–2024 హ్యాక్ 2.0ను జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కోసం చిత్రీకరించిన వీడియోలను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ సమ్మిట్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ సమ్మిట్ ద్వారా ప్రజలకు సైబర్ మోసాలపై మరింత అవగాహన కల్పించే అవకాశం ఉంటుందని మంత్రి అభిప్రాయపడ్డారు. హ్యాక్ 2.0 కార్యక్రమానికి టాలీవుడ్ నటుడు అడివి శేష్ సైతం హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. 'సైబర్ నేరాల నిర్మూలనకు హ్యాక్ సమ్మిట్‌లో నిపుణుల సూచనలు, సలహాలు కీలకం అవుతాయి. సైబర్ సెక్యూరిటీకి వారి అమూల్యమైన సూచనలు ఎంతో అవసరం. సైబర్ నేరాలు కట్టడి చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోంది. టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా మంచి ఫలితాలను సాధిస్తున్నాం. హైదరాబాద్ రియల్ గ్లోబల్ సైబర్ సిటీగా రూపొందుతోంది. ప్రజా శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని అన్నారు. సైబర్ మోసాలకు గురి కాకుండా తెలంగాణ ప్రజలు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంది. మనల్ని మోసం చేసేందుకు కేటుగాళ్లు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటారు. మాటలు చెప్పి బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తారు. అపరిచితుల నుంచి వచ్చే ఎటువంటి ఫోన్ కాల్స్, మెయిల్స్ లేదా మెసేజ్‌లకు స్పందించవద్దు. ఒకవేళ స్పందిస్తే బ్యాంకు ఖాతాల్లోని నగదును ఇట్టే మాయం చేస్తారు. ఈ సైబర్ నేరాలను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే కోట్ల రూపాయలు రికవరీ చేసి బాధితులకు అందజేశాం అని చెప్పారు.ఈ ఏడాది సైబర్ నేరాలు 24 శాతం పెరిగాయని హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. రాష్ట్రంలో 36 రకాల సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్టులు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఉన్నత విద్యావంతులే నేరస్థుల ఉచ్చులో చిక్కుకుని మోసపోతున్నారన్నారు. ఇటీవలే 28 మంది సైబర్ నేరగాళ్లను రాజస్థాన్‌లో అరెస్టు చేశారని గుర్తుచేశారు. వారంతా దేశ వ్యాప్తంగా 243 కేసుల్లో నిందితులుగా ఉన్నారని చెప్పారు.. 28 కేసులు తెలంగాణలోనే ఉన్నాయన్నారు. సుదూర ప్రాంతాల్లో కూర్చుని సైబర్ నేరస్థులు నేరాలకు పాల్పడుతున్నారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లి వారిని అరెస్టు చేయడం సవాళ్లతో కూడుకున్న పని. అరెస్టు చేయడానికి వెళ్లిన సమయంలో స్థానికులు దాడులకు పాల్పడుతున్నారు. చాలా సవాళ్ల మధ్య సైబర్ నేరస్థులను తెలంగాణ పోలీసులు పట్టుకువస్తున్నారు. ఈ సంవత్సరం రూ.35.8 కోట్లు బాధితులకు తిరిగి ఇచ్చామని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ పాల్గొన్నారు.

# దళితబంధు ఇవ్వకపోతే రణరంగమే

## హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరిక



**హుజూరాబాద్,నవంబర్ 6 :** దళితబంధు రెండో విడత నిధుల విషయంలో తలతెగినా వెనకడుగు వేసేది లేదని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. అందరికీ అండగా ఉంటా... ప్రభుత్వంతో కొట్లాడుతా. ఈ నెల 20లోగా నిధులు ఇవ్వకపోతే హుజూరాబాద్ నియోజకవర్గం రణరంగం అవుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులను తిరగనివ్వబోమని స్పష్టం చేశారు. బుధవారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. నాడు కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం పైలెట్ ప్రాజెక్టుగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి హుజూరాబాద్‌లోని సుమారు 20వేల కుటుంబాలను ఆదుకున్నారన్నారు. రెండో విడత దళిత బంధు డబ్బులు వారి అకౌంట్లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఖాతాలను ఫ్రీజ్ చేసి దళితులను దగా చేస్తున్నదని మండిపడ్డారు. దళిత బంధు నిధుల విషయంలో కాంగ్రెస్ నాయకులు.. మాజీ మంత్రి గంగుల కమలాకర్‌తో పాటు తనను కావాలని బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే అసెంబ్లీ సమావేశాల్లో పలుమార్లు దళిత బంధుపై ప్రభుత్వాన్ని నిలదీశానని గుర్తు చేశారు. ఈ నెల 9న హుజూరాబాద్‌లోని తన ఇంటి వద్ద టెంట్ వేసుకొని ఉంటానని, దళిత బంధు రెండో విడత రాని వారంతా వచ్చి తమ దరఖాస్తులు నేరుగా ఇవ్వాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పండించిన పంటను గింజ కూడా కొనడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంటను కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదురొంటున్నారని, ప్రభుత్వంపై నమ్మకం లేకపోవడంతో ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించి క్వింటాల్‌కు రూ.900 నష్టపోతూ అమ్ముకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బాలికను కారులో తీసుకెళ్లి మర్చిపోయిన జవాన్

## ఊపిరాడక బాలిక మృతి

లక్నో, నవంబర్ 6 : బాలికను కారులో తీసుకెళ్లిన ఆర్మీ వ్యక్తి అందులో మరిచిపోయాడు. కారు డోర్ లాక్ చేసి ఫ్రెండ్స్‌తో వెళ్లిపోయాడు. దీంతో ఊపిరాక ఆ చిన్నారి మరణించింది. ఆర్మీ అధికారి అయిన బాలిక తండ్రి ఫిర్యాదుతో ఆ ఆర్మీ వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. హర్యానాలోని జింద్ జిల్లా నిదానీ గ్రామానికి చెందిన సోంబీర్ పూనియా గత నాలుగేళ్లుగా మీరట్‌లోని ఆర్డినెన్స్ యూనిట్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ఫజల్‌పూర్‌లోని ఆర్మీ కాలనీలో కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. మూడేళ్ల వర్తిక, మూడు నెలల భవి అతడి కుమార్తెలు. కాగా, హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన లాన్స్ నాయక్ నరేష్ అదే ఆర్మీ క్వార్టర్స్‌లో నివసిస్తున్నాడు. సోంబీర్ కుటుంబానికి పరిచయం ఉన్న అతడు అక్టోబర్ 30న ఇంటి బయట ఆడుకుంటున్న వర్తికను చూశాడు. ఆ చిన్నారిని తన కారులో బయటకు తీసుకెళ్తానని సోంబీర్ భార్య రీతూకు చెప్పాడు. తొలుత నిరాకరించిన ఆమె ఆ తర్వాత అంగీకరించింది. మరోవైపు నరేష్ ఆ బాలికను తన కారులో తీసుకెళ్లాడు. కంకేర్‌ఖేడాలో రోహటా రోడ్డు వద్ద కారు ఆపాడు. పాపను కారులో మరిచి డోర్ లాక్ చేశాడు. ఫ్రెండ్స్‌ను కలిసి పార్టీలో బిజీ అయ్యాడు. ఆ తర్వాత డ్యూటీకి వెళ్లిపోయాడు. అయితే తమ పాప ఇంటికి చేరకపోవడంతో ఆర్మీ అధికారి సోంబీర్ కుటుంబం ఆందోళన చెందింది. నరేష్‌కు ఫోన్ చేయగా తాను డ్యూటీలో ఉన్నానని చెప్పాడు. దీంతో కుమార్తె మిస్సింగ్‌పై ఆ ప్రాంత పోలీసులకు సోంబీర్ ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఆ కారు వద్దకు చేరుకుని పరిశీలించారు. ఊపిరాడక చనిపోయిన చిన్నారిని కారు లోపల గుర్తించారు. పోస్ట్‌మార్టం కోసం పాప మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆర్మీకి చెందిన నరేష్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు ఏపీ హైకోర్టులో చుక్కెదురు

## 14 రోజుల రిమాండ్ పొడిడింపు


అమరావతి, నవంబర్ 6 : బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు ఏపీ హైకోర్టులో చుక్కెదురైంది. ఉండవల్లిలో జరిగిన మరియమ్మ హత్య కేసులో ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. కాగా, ఇదే కేసులో సోమవారంతో ఆయన రిమాండ్ ముగిసింది. దీంతో తుళ్లూరు పోలీసులు ఆయన్ను మంగళగిరి కోర్టులో హాజరుపరచగా.. న్యాయమూర్తి మరో 14 రోజులకు రిమాండ్ పొడిగించారు. 2020 డిసెంబర్‌లో వెలగపూడిలో రెండు సామాజిక వర్గాల మధ్య గొడవ జరిగింది. ఈ అల్లర్లలో ఒకరిపై మరొకరు రాళ్లు రువ్వుకున్నారు. ఈ ఘటనలో మరియమ్మ అనే మహిళ మృతి చెందింది. మహిళ కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అప్పట్లో తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేశ్ 78వ నిందితుడిగా ఉన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం 7 నవంబర్ 2024





# 2036 ఒలింపిక్స్ భారత్‌లో..?

ప్రపంచంలో అత్యున్నత క్రీడావేదిక "ఒలింపిక్స్"ని భారత్ నిర్వహించే అవకాశం కనిపిస్తోంది. భారత ఒలింపిక్స్ అసోసియేషన్(ఐఓఏ) 2036లో భారతదేశంలో ఒలింపిక్స్ క్రీడలు నిర్వహించేందుకు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐఓసీ)కి అధికారికంగా ఒక లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ని పంపింది. ఒలింపిక్స్‌ని నిర్వహించేందుకు ఆసక్తి వ్యక్తం చేసింది. 2036లో పారాలింపిక్స్ క్రీడలు జరుగుతాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. 2036లో భారత్ ఒలింపిక్స్, పారాలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వాలనే ప్రధాని నరేంద్రమోడీ కలలకు ఇది అద్దంపడుతోంది. ఒక వేళ ఈ అవకాశం లభిస్తే భారత్‌లో యువత సాధికారత, ఆర్థిక వృద్ధి, సామాజిక పురోగతి పెంపొందించే విషయంలో ప్రయోజనాలను తీసుకురాగలదు. పలు సందర్భాల్లో ఈ క్రీడల నిర్వహణ గురించి ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పారిస్ ఒలింపిక్స్ అథ్లెట్లతో జరిగిన సంభాషణల్లో 2036 ఒలింపిక్స్ నిర్వహణ గురించి మాట్లాడారు. "భారతదేశం 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి సిద్ధమవుతోంది. ఈ విషయంలో, గత ఒలింపిక్స్‌లో ఆడిన అథ్లెట్ల నుండి ఇన్‌పుట్ చాలా ముఖ్యం. మీరందరూ చాలా విషయాలను గమనించి, అనుభవించి ఉ ంటారు. మేము దీనిని డాక్యుమెంట్ చేసి ప్రభుత్వంతో పంచుకోవాలనుకుంటున్నాము." ప్రధాని అన్నారు. గతేడాది ముంబైలో జరిగిన 141వ రీజ సెషన్‌లో, 140 కోట్ల మంది భారతీయులు క్రీడలను నిర్వహించడానికి కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. 2036 ఒలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని మోడీ అన్నారు. ఇది 140 కోట్ల మంది భారతీయుల చిరకాల స్వప్నంగా ఆయన అభివర్ణించారు. ఇంటర్నేషనల్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ థామస్ బాచ్ కూడా భారత్ ఆసక్తిని సమర్థించారు. 2036 ఒలింపిక్ క్రీడల్ని నిర్వహించడానికి భారత్‌తో పాటు మరో 10 దేశాలు ఆసక్తి చూపిస్తున్నాయి. మెక్సికో (మెక్సికో సిటీ, గ్వాడలజారా-మాంటెర్రే-టిజువానా), ఇండోనేషియా (నుసంతారా), టర్కీ (ఇస్తాంబుల్), ఇండియా (అహ్మదాబాద్), పోలాండ్ (వార్సా, క్రాకో), ఈజిప్ట్ ( కొత్త అడ్మినిస్ట్రేటివ్ క్యాపిటల్), మరియు దక్షిణ కొరియా (సియోల్-ఇంచియాన్) పోటీలో ఉన్నాయి.



## టీ20 కెప్టెన్‌ని ప్రకటించిన ఆస్ట్రేలియా



జోష్ ఇంగ్లిస్ పాకిస్థాన్‌తో జరగనున్న టి20 సిరీస్‌కు ఆస్ట్రేలియా కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. పెర్త్ లో జరుగుతున్న ప్రస్తుత సిరీస్‌లో చివరి మ్యాచ్‌లో వన్డే జట్టుకు కూడా నాయకత్వం వహిస్తాడు.దీనికి కార ణం బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి సం బంధించిన సన్నాహాలపై కీలక టెస్టు ఆటగాళ్లు దృష్టి సారించారు. దింతో వన్డే, టీ20లకు ఆస్ట్రేలియా కొత్త కెప్టెన్‌ని ప్రకటించింది. వైట్ బాల్ క్రికెట్‌లో జోష్ ఇంగ్లిస్‌కు ఆస్ట్రేలియా బాధ్యతలు అప్పగించారు. కెప్టెన్‌గా, అతను వన్డేలో పాట్ కమిన్స్ ను, అలాగే టి20 ఇంటర్నేషనల్‌లో మిచెల్ మార్ష్ ను భర్తీ చేస్తాడు. జోష్ ఇంగ్లిస్ ఆస్ట్రేలియాకు వన్డేల్లో 30వ కెప్టెన్‌గా, టీ20లో 14వ కెప్టెన్‌గా నిలవనున్నాడు. పాకిస్తాన్‌తో జరిగే వైట్ బాల్ సిరీస్‌లో జోష్ ఇంగ్లీష్ బాధ్యతలు చేపట్టనున్నారు. జోష్ ఇంగ్లీష్ కెప్టెన్సీకి సంబంధించి, పాకి స్థాన్‌తో జరిగే సిరీస్‌కు మాత్రమే అతన్ని కెప్టెన్‌గా నియమించారని తెలుస్తోంది. దీని వెనుక కారణం ఖచ్చితంగా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ. దీని కోసం నవంబర్ 22 నుండి భారత్- ఆస్ట్రేలియా టెస్ట్ సిరీస్ ప్రారంభమవుతుంది. ఆస్ట్రేలియా రెగ్యులర్ వన్డే కెప్టెన్ పాట్ కమిన్స్, టి20 కెప్టెన్ మిచెల్ మార్ష్ దీని కోసం సన్నద్ధమవుతున్నారు. అందువల్ల పాకిస్తాన్‌తో సిరీస్‌లో వీరు ఆడడం లేదు. పాకిస్థాన్‌తో జరిగే సిరీస్‌లో మూడో వన్డే నుంచి ఆస్ట్రేలియా జట్టుకు జోష్ ఇంగ్లీష్ నాయకత్వం వహిస్తాడు. నవంబర్ 10న ఇరు దేశాల మధ్య మూడో వన్డే జరగనుంది. ఆ తర్వాత నవంబర్ 18 వరకు మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరగనుంది. ప్రస్తుతం జరుగుతున్న పాకిస్థాన్ తో జరిగే రెండో వన్డేలో పాట్ కమిన్స్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపడుతున్నారు. ఆ తర్వాత మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్, స్టీవ్ స్మిత్‌లతో పాటు ఈ ఆటగాళ్లంతా వన్డే సిరీస్‌కు దూరమై భారత్‌తో జరిగే టెస్టు సిరీస్‌కు సిద్ధమవుతున్నారు.



## ఐపీఎల్ వేలంలోకి 42 ఏళ్ల ఆటగాడు?

ఐపీఎల్ వేలం ఈసారి ఉత్కంఠగా సాగనుంది. చాలా మంది పెద్ద ఆటగాళ్లు వేలంలో భాగం కానున్నారు. గత సీజన్‌లో తమ జట్లకు కెప్టెన్‌గా వ్యవహరించిన చాలా మంది ఆటగాళ్లు ఈసారి విడుదలైన తర్వాత వేలంలో భాగం కానున్నారు. ఈసారి 42 ఏళ్ల వెటరన్ ప్లేయర్ కూడా వేలం కోసం నమోదు చేసుకున్నాడు. ఈ ఆటగాడు 13 ఏళ్ల తర్వాత వేలానికి వచ్చాడు. అయితే ఈ ఆటగాడు అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ కూడా అయ్యాడు.జేమ్స్ ఆండర్సన్ వేలంలో భాగం కానున్నాడు. ఇంగ్లండ్ మాజీ ఫాస్ట్ బౌలర్ జేమ్స్ ఆండర్సన్ ఈసారి మెగా వేలానికి రిజిస్టర్ చేసుకున్నాడు. 42 ఏళ్ల వయస్సులో జేమ్స్ అండర్సన్ ఫ్రాంచైజీ క్రికెట్ ఆడాలని తన కోరికను వ్యక్తం చేశాడు. 22 ఏళ్ల పాటు అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడి జూలైలో రిటైరైన అండర్సన్, తొలిసారిగా ఐపీఎల్‌లో ఆడటం చూడవచ్చు. పదవీ విరమణ చేసిన ఒక నెల తర్వాత అండర్సన్ ఫ్రాంచైజీ క్రికెట్‌ను అనుభవించడాన్ని ఎంచుకోవచ్చని సూచించాడు. 42 ఏళ్ల అండర్సన్ బేస్ ధర రూ.1.25 కోట్లు కాగా.. 13 సీజన్ల సుదీర్ఘ విరామం తర్వాత వేలంలోకి అడుగుపెట్టనున్నాడు. టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్‌ను కలిగి ఉన్న బౌలర్, 2011- 2012 వేలంలో అమ్ముడుపోని తర్వాత ఐపీఎల్‌లో అరంగేట్రం చేయలేదు. అండర్సన్ 2014 నుండి వార్విక్‌షైర్‌తో లాంక్‌షైర్ తరపున 20 మ్యాచ్ ఆడినప్పటి నుండి ఎటువంటి 20 క్రికెట్ ఆడలేదు. ఇంగ్లండ్‌కు చెందిన ఈ దిగ్గజ ఫాస్ట్ బౌలర్ 19 టీ20 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. అందులో అతను చివరి మ్యాచ్ 2009లో ఆడాడు. ఇందులో 18 వికెట్లు తీశాడు.



## రిషబ్ పంత్‌కు కెప్టెన్సీ బాధ్యతలు..


### టీమిండియా మాజీ ఆటగాడు కీలక వ్యాఖ్యలు

న్యూజిలాండ్‌తో సిరీస్ తర్వాత టీమిండియా ఇప్పుడు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లాల్సి ఉంది. ఇక్కడ ఆస్ట్రేలియాతో టీమిండియా ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ నవంబర్ 22న జరగనుంది. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ ఆడడం కష్టం కాబట్టి టీమ్ ఇండియా బాధ్యతలు ఎవరు తీసుకుంటారనేది ఈ మ్యాచ్ ముందున్న అతిపెద్ద ప్రశ్న. వ్యక్తిగత కారణాల వల్ల రోహిత్ శర్మ ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌కు దూరమయ్యే అవకాశం ఉంది. ఆస్ట్రేలియా టూర్‌కు జస్ప్రీత్ బుమ్రా వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇటువంటి పరిస్థితిలో అతను జట్టుకు నాయకత్వం వహించగలడని నమ్ముతారు. అయితే రిషబ్ పంత్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలని టీమిండియా మాజీ ఆటగాడు మహ్మద్ కైఫ్ అంటున్నాడు. జట్టు కెప్టెన్సీ గురించి మహ్మద్ కైఫ్ మాట్లాడుతూ.. ప్రస్తుత జట్టులో కెప్టెన్సీకి రిషబ్ పంత్ అతిపెద్ద పోటీదారు అని చెప్పాడు. పంత్ కెప్టెన్‌కు అర్హుడు. పంత్ ఎప్పుడు ఆడినా, అతను ఎల్లప్పుడూ టీమ్ ఇండియాను ఫ్రంట్ ఫుట్‌లో ఉంచుతాడు. అతను ఎప్పుడూ టీమ్ ఇండియాను గెలిపించడానికి ప్రయత్నిస్తాడు. అతను ప్రతి సందర్భంలోనూ పరుగులు చేయగలడు. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలో పరుగులు సాధించాడు. భారత్ టర్నింగ్ పిచ్‌పై కూడా పరుగులు సాధించాడు. అతను పూర్తి బ్యాట్స్‌మెన్ అని చెప్పాడు. పంత్‌ను ప్రశంసిస్తూ.. "పంత్ తన చివరి మ్యాచ్ ఆడినప్పుడు అతను లెజెండ్‌గా రిటైర్ అవుతాడు. అతని వికెట్ కీపింగ్ మెరుగుపడిరది. అతను న్యూజిలాండ్‌తో క్రీజులో ఉన్న సమయానికి న్యూజిలాండ్ కష్టాలు పెరిగాయి. కాబోయే కెప్టెన్ కోసం టీమ్ ఇండియా వెతుకుతున్నట్లయితే పంత్‌ను మించిన ఆప్షన్ మరొకటి లేదని తెలిపాడు.

## ఏటీపీ ఫైనల్స్‌కు మాజీ చాంపియన్ దూరం!

ఈ ఏడాది ఆఖర్లో జరుగబోయే ఏటీపీ ఫైనల్స్ కళ తప్పనుంది. ఇటలీలోని టురిన్ వేదికగా నవంబర్ 10 నుంచి జరుగబోయే ఈ టోర్నీకి ఇప్పటికే పలువురు స్టార్లు దూరం కాగా.. ఇప్పుడు మాజీ చాంపియన్ నొవాక్ జకోవిచ్ సైతం ఈ పోటీల్లో పాల్గొనడం లేదు. గాయం నుంచి పూర్తిగా కోలుకోని జకోవిచ్ టోర్నీ నుంచి వైదొలిగాడు. 2023లో ఏటీపీ ఫైనల్స్ చాంపియన్ అయిన జకో చివరగా షాంఘై మాస్టర్స్‌లో ఆడాడు. ఆ టోర్నీ ఫైనల్లో ఇటలీ కెరటం జన్నిక్ సిన్నర్ చేతిలో ఓడిన అతడు మళ్లీ రాకెట్ పట్టలేదు.ప్రతిష్ఠాత్మక ఏటీపీ ఫైనల్స్‌కు దూరమవ్వడం తనకు ఎంతో బాధగా ఉందని జకోవిచ్ అన్నాడు. తన కోసం ఎదురుచూసే అభిమానులకు సారీ చెబుతూ టెన్నిస్ లెజెండ్ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టాడు. 'ఏటీపీ ఫైనల్స్‌కు అర్హత సాధించడం నిజంగా పెద్ద గౌరవం. టురిన్‌లో ఆడేందుకు నేను ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నా. అయితే.. గాయం కారణంగా వచ్చే వారం మొదలయ్యే ఆ టోర్నీలో నేను పాల్గొనడం లేదు అని జకోవిచ్ ఓ ప్రకటనలో వెల్లడిరచాడు. ఏటీపీ ఫైనల్స్‌లో నన్ను చూడాలని కోరుకుంటున్న అభిమానులు క్షమించండి. ఆ టోర్నీలో ఆడనున్న ప్రతి ఒక్కరికీ ఆల్ ది బెస్ట్. మిమ్మల్ని త్వరలోనే కలుస్తాను' అంటూ జోకర్‌గా పేరొందిన తన పోస్ట్‌లో రాసుకొచ్చాడు. ఈ ఏడాది ఫ్రెంచ్ ఓపెన్ సమయంలో జకోవిచ్ మోకాలి కండరాల గాయంతో బాధ పడ్డాడు. ఆ గాయం మళ్లీ తిరగబెట్టడంతో అతడు ఏటీపీ ఫైనల్స్ ఆడకూడదనే నిర్ణయానికి వచ్చాడు.

## మహమ్మద్ కైఫ్ కామెంట్స్ వైరల్?



మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ ఇటీవల టీం ఇండియా గురించి సంచలన వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మ తర్వాత భారత క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా యువ ఆటగాడి రిషభ్ పంత్ ని నియమించాలని అన్నాడు. పంత్ చాలా బాగా బ్యాటింగ్ చేస్తున్నాడు, కీపింగ్ కూడా బాగా చేస్తున్నాడు. అతను ఆడిన కొన్ని ఇన్నింగ్స్‌లు జట్టును గెలిపించాయి. మరోవైపు, రోహిత్ శర్మ న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లలో బాగా ఆడలేకపోయాడు. అతని కెప్టెన్సీ నిర్ణయాలు కూడా కొందరికి అర్థం కాలేదు. ఈ కారణంగా అతనిపై విమర్శలు వస్తున్నాయి. అయితే, భారత క్రికెట్ బోర్డు జస్ప్రీత్ బుమ్రాను రోహిత్ శర్మకు డెప్యూటీగా ఎంచుకుంది. అంటే, రోహిత్ లేనప్పుడు బుమ్రా జట్టును నడిపించాలి. మహమ్మద్ కైఫ్ మాట్లాడుతూ 'రిషభ్ పంత్ ఒక్కడే ప్రస్తుత జట్టులో కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాడు. రోహిత్ శర్మకు తర్వాత అతను చాలా బాగా సరిపోతాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా లాంటి కష్టమైన పిచ్‌లలో కూడా అతను చాలా మ్యాచ్‌లు గెలిపించాడు. పిచ్ ఎలా ఉన్నా, స్పిన్ అయినా, ఫాస్ట్ అయినా అతను నమ్మకంగా ఆడుతాడు' అని చెప్పుకొచ్చాడు. న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో రిషభ్ పంత్ అత్యధిక రన్స్ చేశాడు. భారత జట్టు ఈ సిరీస్ ఓడిపోయినా, పంత్ మాత్రం జట్టుకు ఒకే ఒక్క ఆశాకిరణంలా నిలిచాడు. 'రోహిత్ శర్మ తర్వాత భారత జట్టుకు కెప్టెన్‌గా రిషభ్ పంత్ చాలా బాగుంటాడు. అతను టెస్ట్ క్రికెట్‌లో ఒక లెజెండ్ అవుతాడు. అతని కీపింగ్ చాలా మెరుగుపడిరది. పంత్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు న్యూజిలాండ్ ఆటగాళ్లు ఎలా ఇబ్బంది పడ్డారో మనం చూశాం. ప్రస్తుత ఆటగాళ్లలో పంత్‌కు రోహిత్ శర్మ స్థానంలో టెస్ట్ క్రికెట్ కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకోవడానికి కావాల్సిన ప్రతిభ, అనుభవం, నైపుణ్యాలు ఉన్నాయి' అని కైఫ్ అన్నాడు. అతను ఈ వ్యాఖ్యలు చేయడం ప్రస్తుతం ఇండియన్‌క్రికెట్ వరల్డ్ లో పెను సంచలనంగా మారింది. అతని కామెంట్స్ బాగా వైరల్ అవుతుంది పెద్ద చర్చకు దారి తీస్తున్నాయి.

## ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్..

### భారత్ మేనేజ్‌మెంట్ కీలక నిర్ణయం!




న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ కోల్పోయిన విషయం తెలిసిందే. సొంతగడ్డపై సిరీస్ కోల్పోవడమే కాకుండా.. వైట్ వాష్ ఇవ్వడంతో భారత జట్టుపై విమర్శల వర్షం కురుస్తోంది. కివీస్ టెస్ట్ సిరీస్ ఘోర వైఫల్యం నేపథ్యంలో టీమిండియా మేనేజ్‌మెంట్ దిద్దుబాటు చర్యలకు దిగింది. ఈ క్రమంలో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ముందు టీమ్ మేనేజ్‌మెంట్ కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాటర్లు కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్‌లను వారం ముందుగానే కంగారో గడ్డపైకి పంపనుంది. న్యూజిలాండ్ సిరీస్‌లోని మొదటి టెస్టులో ఆడిన కేఎల్ రాహుల్ పూర్తిగా నిరాశపరిచాడు. మొదటి ఇన్నింగ్స్‌లో డకౌట్ కాగా.. రెండో ఇన్నింగ్స్‌లో 12 రన్స్ చేశాడు. గిల్ అందుబాటులోకి రావడం, పేలవ ఫామ్ కారణంగా.. మిగితా రెండు మ్యాచ్‌లకు బెంచ్‌కే పరిమితం అయ్యాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024కి ఎంపికైన రాహుల్.. ప్రాక్టీస్ కోసం ముందుగానే ఆస్ట్రేలియా గడ్డపై అడగుపెట్టనున్నాడు. నవంబర్ 7 నుంచి ఆస్ట్రేలియా-ఎతో జరగనున్న రెండో టెస్టులో రాహుల్ ఆడే అవకాశాలు ఉన్నాయి. ఆస్ట్రేలియాలో 5 టెస్టులు ఆడిన రాహుల్.. 187 పరుగులు మాత్రమే చేశాడు. ప్రస్తుతం తీవ్ర పోటీ ఉన్న నేపథ్యంలో రాహుల్‌కు తుది జట్టులో చోటు దక్కుతుందో లేదో చూడాలి. యువ వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ తొలిసారి ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్నాడు. విదేశీ గడ్డపై ఆడిన అనుభవం జురెల్‌కు లేకపోవడంతో అక్కడి పరిస్థితులకు అలవాటు పడేందుకు ముందుగానే ఆస్ట్రేలియాకు పంపిస్తోంది. జురెల్ కూడా ఆస్ట్రేలియా-ఎతో జరగనున్న రెండో టెస్టులో ఆడనున్నాడని తెలుస్తోంది. నవంబర్ 22 నుంచి పెర్త్ వేదికగా భారత్, ఆస్ట్రేలియా తొలి టెస్టు ఆరంభం కానుంది. ఈ సిరీస్ టీమిండియాకు ఎంతో కీలకం అన్న విషయం తెలిసిందే.



# గ్లామర్ ఫోజులతో మతిపోగొట్టిన హీరోయిన్ నేహా శెట్టి

ఇప్పుడు సోషల్ మీడియా ప్రపంచంలో ఎక్కడ చూసిన సెలెబ్రిటీల రేర్ పిక్స్ తెగ ట్రెండ్ అవుతోన్న విషయం తెలిసిందే. తమ అభిమాన స్టార్స్ చిన్నప్పటి ఫోటోలను అభిమానులు తెగ వైరల్ చేస్తున్నారు. అలాగే సినీతారలు కూడా తమ చిన్నప్పటి జ్ఞాపకాలను నెట్టింట అభిమానులతో పంచుకుంటున్నారు. తాజాగా ఇప్పుడు ఓ చిన్నారి ఫోటో నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో తమ ఫేవరెట్ స్టార్స్ చైల్డ్ హుడ్ ఫోటోస్ గుర్తించేందుకు నెటిజన్స్ సైతం తెగ ఇంట్రస్ట్ చూపిస్తున్నారు. అందుకే ఇప్పుడు మీ కోసం ఈ స్టార్ హీరోయిన్ చిన్ననాటి ఫోటో తీసుకు వచ్చాము. పైన ఫోటోలో క్యూట్ క్యూట్ చూపు లతో ముద్దులొలుకుతున్న బుజ్జి పిల్ల ఇప్పుడు టాలీవుడ్ స్టార్ హీరోయిన్. తనే హీరోయిన్ నేహా శెట్టి. మొదటి తోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఆ ఒక్క ఈ అమ్మడు క్రేజ్ మా ర్చేసింది. అదే డీజే టిల్లు ఈ తో నేహాకు అబ్బా యిల్లో విపరీతమైన ఫాలోయింగ్ ఏర్పడింది. ఆ ఒక్క తో తన అందాలలో కుర్రాళ్ల మతులు పోగొట్టింది. ముఖ్యంగా మీమ్స్ రాయుళ్లకు ఈ ముద్దు గుమ్మ లో చెప్పిన డైలాగ్స్ తెగ వాడేస్తున్నారు. దీంతో సోషల్ మీడియాలో ఈ అమ్మడు ట్రెం డ్ సెట్టర్‌గా మారింది. డీజే టిల్లును ముప్పు తిప్పలు పెట్టిన రాధిక అలియాస్ నెహాశెట్టికి నెట్టింట విపరీతమైన ఫాలోయింగ్ ఉంది. డైరెక్టర్ పూరి తనయుడు ఆకాశ్ హీరోగా నటించిన మెహబూబా తో తెలుగు పరిచయ మైన నేహ శెట్టి.. ఆ తర్వాత గల్లిరౌడీ మూవీ తో ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యింది. ఇక యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ సరసన డీజే టిల్లు తో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది. ఈ మూవీలో రాధికా అంటూ టిల్లు చెప్పే డైలాగ్స్ నెట్టింట్లో యమ క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ తర్వాత నేహాకు తెలుగులో వరుస ఆఫ ర్స్ వచ్చా యి. ప్రస్తుతం నెట్టింట ఫుల్ యా క్టివ్ అయ్యింది నేహా శెట్టి. తాజాగా ఈ అ మ్మడు షేర్ చేసిన ఫోటోస్ వైరలవుతున్నాయి.





# నేషనల్ క్రష్ ఇమేజ్‌ను క్యాష్ చేసుకుంటున్న రష్మిక

కన్నడ తో సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చిన రష్మిక మందన్న తెలుగు ఇండస్ట్రీలో స్టార్ ఇమేజ్ అందుకున్నారు. ఆ హైప్‌తోనే నేషనల్ క్రష్ ఇమేజ్ సొంతం చేసుకొని బాలీవుడ్ మేకర్స్‌ను కూడా ఎట్రాక్ట్ చేశారు. అదే జోరులో బాలీవుడ్ మూవీస్‌ని కూడా లైన్‌లో పెట్టారు మన శ్రీవల్లి. షార్ట్ స్పాన్‌లోనే సౌత్‌లో టాప్ లీగ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన రష్మిక మందన్న ఇప్పుడు బాలీవుడ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అయితే నార్త్ జర్నీలో ముందు కాస్త తడబడినట్టుగా కనిపించిన రష్మికకు ఇప్పుడు మాత్రం అన్నీ పాజిటివ్ సైన్సే కనిపిస్తున్నాయి. ముఖ్యంగా నేషనల్ క్రష్ ఇమేజ్‌ను పర్ఫెక్ట్ క్యాష్ చేసుకుంటూ వరుస అవకాశాలతో దూసుకుపోతున్నారు. యానిమల్ సక్సెస్ తరువాత రష్మిక బాలీవుడ్‌లోనూ మోస్ట్ వాంటెడ్‌గా మారిపోయారు. రీసెంట్‌గా బాలీవుడ్‌లో క్రేజీ ప్రాజెక్ట్స్ సైన్ చేశారు ఈ బ్యూటీ. సల్మాన్ ఖాన్ హీరోగా మురుగదాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సికందర్‌తో పాటు విక్కీ కౌషల్‌కు జంటగా చావా మూవీలో నటిస్తున్నారు. తాజాగా మరో కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు ఈ బ్యూటీ. లేటెస్ట్ సెన్సేషన్ ముంజ్య మూవీ దర్శకుడు ఆదిత్య సత్పోదర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'థమా' లో నటిస్తున్నారు ఈ బ్యూటీ. ఆయుష్మాన్ ఖుర్రాన హీరోగా తెరకెక్కుతున్న ఈ నెక్ట్స్ ఇయర్ దీపావళికి రిలీజ్ కానుంది.

# ఘాటైన సొగసులతో రొమాంటిక్ హీరోయిన్

టాలీవుడ్ యువతను తన గ్లామర్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకుంటూ, సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో నిలిచే కేతిక శర్మ మరోసారి తన ప్రత్యేకతను చూపించింది. కేవలం గ్లామర్ లుక్‌కే పరిమితం కాకుండా ట్రెడిషనల్ టచ్‌ను జోడిస్తూ తనలోని సొగసును మరింత అందంగా ప్రదర్శించింది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ ఫోటోలు వైరల్‌గా మారాయి. "భయంకరమైన సోల్, ధైర్యవంతమైన హృదయం, మరియు దృఢమైన మనస్సు" అంటూ క్యాప్షన్ జతచేసిన ఈ ఫోటోలు యువతను మరింత ఆకర్షిస్తున్నాయి. కేతిక గ్లామరస్ సారీలో అద్భుతంగా కనిపిస్తుండగా, ఆమె వేసుకున్న బ్రాండెడ్ హ్యాండ్‌మేడ్ ఆభరణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నెవ్వర్ బిఫోర్ అనేలా ఓ ట్రెడిషనల్ ఘాటైన లుక్‌లో దర్శనం ఇచ్చిన కేతిక, ఆ ఫోటోషూట్ ద్వారా తనలోని కొత్త కోణాన్ని చూపించింది. ఎల్లప్పుడూ గ్లామర్ డోస్‌లో మాత్రమే కాకుండా, ఈసారి తన స్టన్నింగ్ లుక్‌తో అందరి మనసులను దోచుకుంది.

ఈ తరహా ఫోటోషూట్ల ద్వారా కేతిక యూత్‌లో మరింత క్రేజ్ సంపాదించుకుంటోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండటం వల్ల తన అభిమానులతో ఎప్పటికప్పుడు టచ్‌లో ఉంటూ, సరికొత్త ఫ్యాషన్ ట్రెండ్స్‌ను ప్రదర్శించడం కేతిక ప్రత్యేకత. ఇలాంటి ప్రెజెన్స్‌తో టాలీవుడ్‌లో మరిన్ని అవకాశాలు దక్కించుకోవాలని కేతిక ఆశిస్తోంది. ఇక ఆమె కెరీర్ విషయానికి వస్తే ఇటీవల అవకాశాలు తగ్గాయి.

2021లో రొమాంటిక్ సినిమా ద్వారా తెలుగు తెరకు పరిచయమైన అమ్మడు ఆ తరువాత లక్ష్య -రంగ రంగ వైభవంగా సినిమాల్లో హీరోయిన్ గా అవకాశాలు అందుకుంది. కానీ ఏ సినిమా కూడా అమ్మడికి సరైన సక్సెస్ ఇవ్వలేదు. ఆ మధ్య బ్రో సినిమాలో నటించినప్పటికీ అదేమీ పెద్దగా క్లిక్ కాలేదు. ప్రస్తుతం సోషల్ మీడియాలో మాత్రం తన గ్లామర్ తోనే ఫాలోవర్స్ ను పెంచుకుంటోంది. అలాగే వెబ్ సిరీస్ లలో కూడా నటించేందుకు ఆమె ఆసక్తి చూపుతోంది. మరి ఈ గ్లామర్ షో ద్వారా కేతిక ఏమైనా కొత్త అవకాశాలు అందుకుంటుందో లేదో చూడాలి.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986